



# సాయి సూర్య

తెలుగు దిన పత్రిక

www.saisuryaa.com T/TG/2024/1225/9690/1229



రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం

అసలైన అక్షరాన్ని రుచి చూపేందుకు..
కన్నది విన్నది పంచుకున్నది ప్రజలకు అందించాలని..
వారి సాధకబాధకాల్లో మమేకమై
పరిష్కార మార్గాలకు దిక్సూచిగా
మారాలని అనుకుంటున్నారా? విశాలమైన జర్నలిజం
వృత్తిలో రాణించాలని కోరుకుంటున్నారా? అయితే..

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక

మీలో చక్కని వేదికగా నిలుస్తోంది.
ఎవరి ఒత్తిడి లేని విలేకరి వృత్తిని
చాటేందుకు సాదరంగా ఆహ్వానిస్తోంది.

జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను

సంప్రదించండి
99493 60937,
9100900931



ప్రచురణ: హైదరాబాద్, సంపుటి : 01 సంచిక : 16 ఎడిటర్ : పాలగోని రాజేష్ బుధవారం -12-03-2025 పేజీలు : 8 వెల : 4-00




## గ్రూప్-2 పరీక్షా ఫలితాలు విడుదల

హైదరాబాద్,**సాయి సూర్య** ప్రభుత్వ శాఖల్లోని ఖాళీల భర్తీకి నిర్వహించిన గ్రూప్-2 పరీక్ష ఫలితాలు మంగళవారం సాయంత్రం విడుదలయ్యాయి. జనరల్ ర్యాంకింగ్ లిస్టును టీజీపీఎస్సీ వెబ్‌సైట్‌లో పొందుపరిచింది. 783 పోస్టుల భర్తీకి 2022లో గ్రూప్-2 నోటిఫికేషన్ విడుదలకాగా, 5 లక్షలకుపైగా అభ్యర్థులు దరఖాస్తు చేసుకున్నారు.

## అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

- దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరి
- ఆర్థిక వ్యవస్థ పటిష్టంగానే ఉందని వైట్‌హౌజ్ ప్రకటన



వివరాలు 2లో

## అన్నదాతలపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్

- మత్తళ్లు దుంకిన చెరువులు అట్టడుగుకు
- ప్రాజెక్టులను పడావుపెట్టి ఆంధ్రాకు నీళ్లు
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఫైర్



హైదరాబాద్, **సాయి సూర్య**

: నాడు మత్తళ్లు దుంకిన చెరువుల్లో నేడు నీళ్లు అట్టడుగుకు చేరాయని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తంచేశారు. నాడు కాలువల నిండా నీళ్లు పారించి ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు రైతులకు కేసీఆర్ అండగా నిలిచారని మంగళవారం ఎక్స్ వేదికగా గుర్తుచేశారు. సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరెంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు,

పంటల కొనుగోళ్లతో రైతులకు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషం ఉండేదని పేర్కొన్నారు.

మిగతా 2లో



## నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం'

- ఒక్కొక్కరికి రూ.3 లక్షల ఆర్థిక సాయం ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మందికి వర్తింపు
- కొత్త పథకాన్ని ప్రకటించిన ప్రభుత్వం
- రూ.6000 కోట్ల కేటాయింపు
- 15 నుంచి ఆన్‌లైన్‌లో దరఖాస్తులు
- జూన్ 2న మంజూరు పత్రాల అందజేత
- డిప్యూటీ సీఎం భట్టి వెల్లడి.. గత సర్కారు యువతను విస్మరించిందని విమర్శ

మిగతా 2లో

హైదరాబాద్, **సాయి సూర్య:**

నిరుద్యోగ యువత కోసం రాష్ట్ర ప్రభుత్వం కొత్త పథకాన్ని ప్రకటించింది. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగ యువత కోసం 'రాజీవ్ యువ వికాసం' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క చెప్పారు. ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ కార్పొరేషన్ల ద్వారా 5 లక్షల మంది యువతకు ఈ పథకం కింద స్వయం ఉపాధి అవకాశాలను కల్పిస్తామని వెల్లడించారు. చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో భట్టి మాట్లాడుతూ.. గత బీఆర్ఎస్ సర్కారు నిరుద్యోగ యువతను పూర్తిగా విస్మరించిందన్నారు. కార్పొరేషన్లకు నిధులివ్వకుండా నిర్లక్ష్యం చేసిందని ఆరోపించారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే యువతకు స్వయం

### రాజ్యసభలోకాంగ్రెస్ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే

## వ్యాఖ్యలు దుమారం

**రాజ్యసభలో క్షమాపణలు చెప్పిన మల్లిఖార్జున్ ఖర్గే**

న్యూఢిల్లీ:**సాయి సూర్య**

రాజ్యసభలో ఇవాళ కాంగ్రెస్ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గేచేసిన వ్యాఖ్యలు దుమారం రేపాయి. దీంతో ఆయన డిప్యూటీ చైర్మెన్ హరివంశ్‌కు క్షమాపణలు చెప్పారు. జాతీయ ఎడ్యుకేషన్ పాలసీపై చర్చ చేపట్టేందుకు సిద్ధంగా ఉన్నామని, మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ ఎక్కడ ఉన్నారని ఖర్గే అన్నారు. ఆ సమయంలో ఆయన మాట్లాడుతూ..





ప్రభుత్వాన్ని తోసి వేసేందుకు సిద్ధంగా ఉన్నట్లు పేర్కొన్నారు. తోకేంగే అంటూ హిందీ పదాన్ని వాడారు. దీని పట్ల బీజేపీ అభ్యంతరం వ్యక్తం చేసింది

- మిగతా 2లో పేజీలో

## సారూ..మీరే ముందుండి పోరాడాలె



- కేసీఆర్‌ను కోరిన రైతు బోర్ల రాంరెడ్డి
- నాగార్జునసాగర్‌ల నీళ్లన్నీ ఒడగొట్టించిండ్రు
- ఏపీ సీఎం చంద్రబాబు చేతిలో కేఆర్ఎంబీ
- నల్లగొండ నుంచి కేసీఆర్‌ను కలిసేందుకు రాక
- రామన్నా..బాగున్నవా?'అంటూ ఆత్మీయంగా పలకరించిన కేసీఆర్



### కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

- దత్తత గ్రామంలో మంత్రి సీతక్కతో కలసి పర్యటన
- గిరిజనుల ఇంగ్లీష్ ప్రావీణ్యంపై ఆశ్చర్యం
- కొండపర్తిలో పర్యటించిన గవర్నర్ జిష్ణుదేవ్ వర్మ

వివరాలు 2లో

## రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడు

**కేంద్ర మంత్రులు గడ్కరీ, రామ్మోహన్ నాయుడు ఈ మేరకు హామీలు ఇచ్చారు**

- రెండున్నరేళ్లలో మామునూరు విమానాశ్రయం
- అనర్హత భయంతోనే అసెంబ్లీకి కేసీఆర్
- బీఆర్ఎస్ ఇక గతమే.. మరో పదేళ్లు
- రేవంతే సీఎం ఢిల్లీలో మీడియాతో మంత్రి కోమటిరెడ్డి



న్యూఢిల్లీ, **సాయి సూర్య**

రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడ్డు(ఆర్ఆర్ఆర్)కు సంబంధించిన పెండింగ్ అంశాలను పూర్తిచేసి, పనులను ప్రారంభించేలా చూస్తామని కేంద్ర మంత్రి నితిన్ గడ్కరీ హామీ

మిగతా 2లో


మీరు మీ ఖాళీ సమయాన్ని ఎక్కువగా
Social Media లో గడుపుతూ ఉంటారా ...?
మీకు తెలుసా ...?
మీ వయసు 18 సంవత్సరాలు నిండినట్లయితే ...
ఇప్పుడు మీరు ఆన్లైన్ లో వర్క్ చేస్తూ నెల నెలా ...
15,000 నుంచి 20,000
సంపాదించే అవకాశం ఉంది. కంపెనీ వివరాలు, వర్క్ వివరాల కోసం వెంటనే
6305474556 నెంబర్‌కు హాయ్ అని వాట్సాఫ్ చేయండి.
STUDENTS, EMPLOYEES, HOUSE WIFE`S
కూడ చేయవచ్చు.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 12 మార్చి 2025

# రాజ్యసభలోకాంగ్రెస్ ఎంపీ మల్లిఖార్జున్ ఖర్గే వ్యాఖ్యలు దుమారం

(మొదటి పేజి (తరువాయి)

చైర్‌ను చూస్తూ ఖర్గే చేసిన వ్యాఖ్యలు అప్రజాస్వామికంగా ఉన్నాయని బీజేపీ ఆరోపించింది. ఖర్గే క్షమాపణలు చెప్పాలని బీజేపీ నేత జేపీ నడ్డా డిమాండ్ చేశారు.తాను చేసిన వ్యాఖ్యల పట్ల క్షమాపణలు చెబుతున్నట్లు ఖర్గే తెలిపారు. ఖర్గే వ్యాఖ్యలను కూడా రికార్డుల నుంచి తొలగిస్తున్నట్లు చెప్పారు. కేవలం ప్రభుత్వాన్ని టార్గెట్ చేయాలన్న ఉద్దేశంతో తాను అలా మాట్లాడానని, చైర్‌ను ఉద్దేశించి ఏ వ్యాఖ్యలు చేయలేదన్నారు. త్రిభాషా విధానాన్ని తమిళనాడు సర్కారు అమలు చేయడం లేదని ఎన్‌ఈపీపై మంత్రి ధర్మేంద్ర ప్రదాన్ పేర్కొన్న విషయం తెలిసిందే. అయితే ఆ సమయంలో ఆయన తమిళనాడు సర్కారును తీవ్రంగా తప్పుపట్టారు. విద్యార్థుల జీవితాలను నాశనం చేస్తూ.. అనాగరికంగా డీఎంకే ఎంపీలు వ్యవహరిస్తున్నట్లు మంత్రి ఆరోపించారు. ఆ వ్యాఖ్యలను ఖండిస్తూ.. డీఎంకే ఎంపీలు ధర్నా చేపట్టాయి. మంత్రి రాజీనామా కోరుతూ డీఎంకే ఎంపీలు ఆందోళన చేపట్టారు.

## అమెరికా స్టాక్ మార్కెట్లలో భారీ కుదుపు

న్యూయార్క్,మార్చి11అమెరికా స్టాక్ మార్కెట్లు దాదాపు 20 రోజుల వ్యవధిలోనే భారీగా పతనం అయ్యాయి. స్టాక్స్‌లోని మదుపర్ల సంపద 4 ట్రిలియన్ డాలర్ల మేర అంటే దాదాపు రూ.349 లక్షల కోట్లు మేరకు ఆవిరైపోయింది. ఇది యూకే, ఫ్రాన్స్ వంటి దేశాల జీడీపీ కంటే ఎక్కువ కావడం గమనార్హం. ముఖ్యంగా అమెరికా ఫెడరల్ గవర్నమెంట్ షట్‌డౌన్ భయాలు సూచీలను వెంటాడుతున్నాయి. దీనికి ట్రంప్ అస్థిర విధానాలు తోడయ్యాయి. ఓవైపు మారెట్లు పతనం అవుతున్నా.. ఆర్థిక వ్యవస్థ మాత్రం బలంగానే ఉందని శ్వేతసౌధంలోని ది నేషనల్ ఎకనామిక్ కౌన్సిల్ అధిపతి కెవిన్ హస్సెట్ట్ చెప్పారు. ఆర్థిక మాంద్యం భయాలను తోసిపుచ్చారు. ఆర్థిక వ్యవస్థ బలంగా ఉందని చెప్పేందుకు పలు కారణాలున్నాయన్నారు. ఇక సుంకాల విషయంలోని అస్పష్టత త్వరలోనే తొలగిపోతుందన్నారు. ఇక పన్ను కోతలు పెట్టుబడులను ప్రోత్సహిస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు.

## కొండపర్తి బ్రాండ్ కనిపించాలి

ములుగు,మార్చి11 తాను దత్తత తీసుకున్న ములుగు జిల్లా కొండపర్తి గ్రామానికి గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ రోడ్డు మార్గాన చేరుకున్నారు. మంత్రి సీతక్క, ప్రిన్సిపల్ సెక్రెటరీ కిషోర్ , కలెక్టర్ దివాకర, ఐటీడీఏ పీఓ చిత్ర మిశ్రా ఘన స్వాగతం పలికారు. ఆదివాసీలు వారి నృత్యాలతో ఆకట్టుకున్నారు. కుమురం భీమ్, బిర్సా ముండా విగ్రహాలకు గవర్నర్ జిష్ణు దేవ్ వర్మ, మంత్రి సీతక్క ఆవిష్కరించారు. పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ అభివృద్ధి నిమిత్తం రూ. కోటి 50 లక్షల విలువైన పనులు ప్రారంభించారు. మహిళల కోసం ఏర్పాటు చేసిన కుట్టు మిషన్ శిక్షణ కేంద్రాన్ని ప్రారంభించారు. అగన్వాడీ కేంద్రంలో విద్యార్థులతో అక్షరాభ్యాసం చేయించారు. మహిళల కొరకు మిర్చి యూనిట్, మసాల, పసుపు, పిండి యూనిట్ ప్రారంభించారు. ఈ సందర్భంగా గవర్నర్ జిష్ణు దేవ్ మాట్లాడుతూ.. 'ఆదివాసీలు వెనకబడి ఉన్నారు కాబట్టి అధికారులందరూ కలిసి ఈ గ్రామాన్ని అభివృద్ధి చేయాలి. ఇక్కడ పిల్లలు ఇంగ్లీష్ లో మాట్లాడం చాలా ఆనందం అనిపించింది. ఈ కొండపర్తి గ్రామాన్ని దేశంలో రోల్ మోడల్ గ్రామంగా తీర్చిదిద్దాలి. నేను ఆదివాసీ కుటుంబం నుంచి వచ్చాను. మా గ్రామం కూడా నా చిన్నప్పుడు కొండపర్తిలానే ఉండేది.కొండపర్తిలో తయారుచేసే మసాలా, కారం, పసుపు ఒక ప్రత్యేక బ్రాండ్ లు గా నిలవాలని ఆయన పేర్కొన్నారు.

## ఎన్నికలప్రక్రి, ఓటర్ల జాబితాపై ఇసి స్పందన

న్యూఢిల్లీ,మార్చి11 దేశవ్యాప్తంగా జరిగే ఎన్నికల పక్రియ, ఓటర్ల జాబితాపై ప్రతిపక్షాలు కొంతకాలంగా పలు సందేహాలు వ్యక్తం చేస్తున్న నేపథ్యంలోనే ఇసి దిద్దుబాటు చర్యలకు దిగింది. పార్లమెంట్‌లో కూడా సోమవారం విపక్షాలు చర్చకు పట్టుబట్టాయి. పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల్లో భాగంగా ప్రతిపక్షాలు దేశవ్యాప్తంగా ఓటర్ జాబితా, గుర్తింపు కార్డుల అంశంపై ప్రశ్నలు లేవనెత్తాయి. దీనిపై చర్చ జరపాలని డిమాండ్ చేస్తున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో వివిధ సమస్యలను పరిష్కరించి.. ఎన్నికల పక్రియను మరింత బలోపేతం చేసేందుకు కేంద్ర ఎన్నికల సంఘం కసరత్తు చేస్తోంది. దీనికి సహకరించాలంటూ రాజకీయ పార్టీలకు పిలుపునిచ్చింది. ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారులు, చీఫ్ ఎలక్టోరల్ ఆఫీసర్ల స్థాయిలో అపరిష్కృతంగా ఉన్న సమస్యలను తమ దృష్టికి తీసుకురావాలని అన్ని జాతీయ, రాష్ట్ర పార్టీలకు ఈసీ సూచించింది. ఏప్రిల్ 30 నాటికి సలహాలను అందించాలని కోరింది. అందుకు సంబంధించి రాజకీయ పార్టీలకు సూచనలిచ్చింది. ఎన్నికల పక్రియను మరింతగా బలోపేతం చేసేందుకు ఆయా పార్టీల అధ్యక్షుడు, సీనియన్ నేతలతో చర్చలు జరిపేందుకు యోచిస్తున్నట్లు ఓ ప్రకటనలో వెల్లడించింది. పార్టీల సీనియర్ నేతలు అందించే కీలక సూచనలను స్వీకరించనున్నట్లు తెలిపింది.

## అన్నదాతలపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కార్

కేసీఆర్ పాలనలో వ్యవసాయ అనుకూల విధానాలతో సాగు పండుగలా విరాజిల్లిందని, ఇప్పుడు అలంపూర్ నుంచి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుంచి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనంలో సాగుతున్నదని వాపోయారు.సాగునీళ్లు లేక పంటలు ఎండుతుంటే రైతుల గుండెలు మండుతున్నాయని ఆందోళన వ్యక్తంచేశారు.

కాంగ్రెస్ ప్రభుత్వం మన ప్రాజెక్టులను పడావుబెట్టి, ఆంధ్రాకు నీళ్లు వదిలి పంటలను ఎండబెడుతున్నదని మండిపడ్డారు. 15 నెలల పాలనలో రైతుభరోసా రాలేదని,

సాగునీళ్లు, కరెంటు, విత్తనాలు, ఎరువులు అందడం లేదని ఆగ్రహం వ్యక్తంచేశారు. అన్ని గండాలను దాటుకొని పంటలు పండిస్తే కొనుగోళ్లు ఉండవని ఎద్దేవాచేశారు.

అన్నదాతలపై కక్షగట్టిన కాంగ్రెస్ సర్కారు వ్యవసాయాన్ని ఆగం పట్టించిందని దుయ్యబట్టారు. 'కాంగ్రెస్ వచ్చింది.. కరువు తెచ్చింది.. ఎట్లుండె తెలంగాణ ఎట్లయింది?' అంటూ కేటీఆర్ వాపోయారు.

# నిరుద్యోగులకు రాజీవ్ యువ వికాసం

(మొదటి పేజి (తరువాయి)

ఉపాధి పథకాలను అందించాలని సీఎం రేవంత్‌రెడ్డి నిర్ణయం తీసుకున్నారన్నారు. ఎస్సీ అభివృద్ధి, గిరిజన సంక్షేమ శాఖలు సీఎం వద్ద, బీసీ సంక్షేమ శాఖ పొన్నం ప్రభాకర్ వద్ద ఉన్నాయని తెలిపారు. యువతకు స్వయం ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో వారు కార్యాచరణ ప్రణాళికను రూపొందించారన్నారు. ఇప్పటికే టీజీపీఎస్సీ ద్వారా ఉద్యోగాలను భర్తీ చేస్తూ నిరుద్యోగులకు ఉద్యోగావకాశాలు కల్పిస్తున్నామని, ఇంకా మిగిలిపోయిన వారికి స్వయం ఉపాధి పథకాలను అందించాలని నిర్ణయించామని చెప్పారు.అందులో భాగంగానే రాజీవ్ యువ వికాసం పథకాన్ని అమలు చేయాలని నిర్ణయించినట్లు తెలిపారు. ఈ పథకం కిందో ఒక్కో ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ నిరుద్యోగికి రూ.3 లక్షల వరకు ఆర్థిక సాయాన్ని అందిస్తామన్నారు. రాష్ట్రంలోని 5 లక్షల మంది నిరుద్యోగ యువతీ యువకులకు ఈ సాయం




అందిస్తామని చెప్పారు. ఇందుకోసం రూ.6000 కోట్లను కేటాయించనున్నట్లు వెల్లడించారు. ఒక్కొక్కరికి అందించే ఆర్థిక సహాయంలో బ్యాంకు లింకేజీ ఉంటుందన్నారు. రూ.3 లక్షలు పూర్తిగా సబ్సిడీనా? బ్యాంకు రుణమా? ఎంత శాతం సబ్సిడీ? అనే వివరాలను త్వరలో వెల్లడిస్తామని భట్టి చెప్పారు. విధివిధానాలు, లబ్ధిదారుల అర్హతలు వంటి వివరాలను కూడా ప్రకటిస్తామన్నారు. లబ్ధిదారుల వయసు 55 ఏళ్లకు మించి ఉండరాదని తెలిపారు. పథకానికి సంబంధించి ఈ నెల 15న నోటిఫికేషన్ జారీ చేస్తామని, ఏప్రిల్ 5 వరకు నిరుద్యోగులు ఆన్‌లైన్‌లో దరఖాస్తులు చేసుకోవాల్సి ఉంటుందని వివరించారు. ఏప్రిల్ 6 నుంచి మే 31 వరకు లబ్ధిదారుల ఎంపిక జరుగుతుందన్నారు. ఎంపికైన వారికి రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవమైన జూన్ 2న స్వయం ఉపాధి పథకాల మంజూరు పత్రాలను అందజేస్తామని తెలిపారు.

### చాకలి ఐలమ్మ వర్సిటీకి రూ.540 కోట్లు

చాకలి ఐలమ్మ మహిళా యూనివర్సిటీలో భవనాల నిర్మాణానికి రూ.540 కోట్లను కేటాయించినట్లు భట్టి తెలిపారు. మూసీ పునరుజ్జీవ ప్రాజెక్టు పూర్తయిన తర్వాత యూనివర్సిటీ ప్రధాన ద్వారాన్ని తిరిగి ప్రారంభిస్తామని తెలిపారు.

వర్సిటీ ప్రాంగణంలోని వారసత్వ కట్టడాల పునరుద్ధరణకు రూ.15.5 కోట్లు, నూతన భవన నిర్మాణాలకు రూ.100 కోట్లను తక్షణమే విడుదల చేస్తామని చెప్పారు.

# రెండు నెలల్లో రీజినల్ రింగ్ రోడు

(మొదటి పేజి (తరువాయి)

ఇచ్చారని రాష్ట్ర రోడ్లు, భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి వెల్లడించారు.

మంగళవారం ఆయన ఢిల్లీలో కేంద్ర మంత్రులు నితిని గడ్కరీ, రామ్మోహన్ నాయుడులను వేర్వేరుగా కలిశారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై వారితో చర్చించారు. ఆయా పనులను వేగవంతం చేయాలని కోరుతూ వినతిపత్రాలు సమర్పించారు. అనంతరం తెలంగాణ భవన్‌లో విలేకరులతో మాట్లాడుతూ..భేటీల వివరాలను వెల్లడించారు. ఆర్‌ఆర్‌ఆర్‌కు కేంద్ర మంత్రివర్గ ఆమోదం లభించేలా చూడాలని గడ్కరీని కోరినట్లు వివరించారు. "ఆర్‌ఆర్‌ఆర్ ఉత్తర భాగానికి సంబంధించి గత ఏడాది డిసెంబరు 27న రూ.7,100 కోట్లతో ఐదు ప్యాకేజీలుగా టెండర్లను పిలిచారు. అటవీ అనుమతులను వేగవంతం చేయాలని, ఆర్థిక త్రైపాక్షిక ఒప్పందంపై సంతకం చేయాలని గడ్కరీని కోరాం. చౌటుప్పల్-అమన్‌గల్-షాద్‌నగర్-సంగారెడ్డి మీదుగా నిర్మిస్తున్న దక్షిణ భాగం అలైన్‌మెంట్‌ను ఖరారు చేయాలని విన్నవించాం" అని కోమటిరెడ్డి పేర్కొన్నారు.

### హైదరాబాద్-శ్రీశైలం ఎలివేటెడ్ కారిడార్

"హైదరాబాద్-శ్రీశైలం 187 కిలోమీటర్ల రహదారిలో అమ్రాబాద్ పులుల అభయారణ్యం మీదుగా 62 కిలోమీటర్ల ఎలివేటెడెట్ కారిడార్ నిర్మించాలి. అటవీ ప్రాంతం కావడంతో అనుమతుల్లేక ఈ ప్రాంతంలో అభివృద్ధి జరగలేదు. ఈ పుణ్యక్షేత్రానికి వచ్చే భక్తులకు ఎలివేటెడ్ కారిడార్ సౌకర్యవంతంగా ఉంటుంది" అని గడ్కరీని కోమటిరెడ్డి కోరారు. ఎలివేటెడ్ కారిడార్‌తోపాటు.. సోమశిల కేబుల్ బ్రిడ్జికి టెండర్లను ఆహ్వానించేందుకు గడ్కరీ సానుకూలంగా స్పందించారని మంత్రి తెలిపారు. "

# రాష్ట్రంలోని రైతాంగ సమస్యలపై రణభేరి మోగిద్దాం



హైదరాబాద్, మార్చి 11 మంగళవారం తెలంగాణభవన్‌లో పార్టీ అధినేత కేసీఆర్ అధ్యక్షతన బీఆర్‌ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. బుధవారం నుంచి ప్రారంభం కానున్న శాసనసభ, శాసనమండలి సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. ప్రజాసమస్యలపై రాజీలేని పోరాటం చేయాలని పిలుపునిచ్చారు.రాష్ట్ర ప్రభుత్వ అవినీతి, ప్రజావ్యతిరేక కార్యక్రమాలపై చీల్చిచెండాడాలని సూచించారు. రాష్ట్రంలో రైతాంగం ఎదుర్కొంటున్న సమస్యలపై రణభేరి మోగించాలని కేసీఆర్ పిలుపునిచ్చారు. ఎండిన పంటలు, దొరకని సాగునీరు, అందని కరెంటు, కాలిపోతున్న మోటర్లు మొదలైన రైతాంగ సమస్యలపై ఉభయసభల్లో పోరాటం చేయాలని సూచించారు. పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లో నెలకొన్న మంచినీటి కొరత తదితర అంశాలపై శాసనమండలి, శాసనసభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని సూచించారు. అసెంబ్లీ ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీల అమలులో ప్రభుత్వం అనుసరిస్తున్న మోసపూరిత వైఖరిని నిలదీయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా నెలకొన్న రైతాంగ స్థితిగతులను కండ్లకు కట్టి ఆ సమస్యల పరిష్కారం విషయంలో సర్కార్ మెడలు వంచి రైతాంగానికి న్యాయం చేసే దిశగా కార్యాచరణ ఉండాలని, ఆ దిశగా సభలో ప్రస్తావించాలని కేసీఆర్ ఉద్బోధించారు.

బీసీ, ఎస్సీ రిజర్వేషన్ బిల్లుకు మద్దతుగా..

బీసీ రిజర్వేషన్ల పెంపు, ఎస్సీ వర్గీకరణ బిల్లులకు మద్దతుగా బీఆర్‌ఎస్ తన గొంతు వినిపించాలని ప్రజాప్రతినిధులకు కేసీఆర్ సూచించారు. గొర్రెల పంపిణీ, చేపల పంపిణీ కార్యక్రమాల అమలులో విఫలమైనందుకు ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. రాష్ట్రవ్యాప్తంగా దయనీయంగా మారి, గురుకుల పాఠశాలలు నిర్వీర్యం అవుతున్నాయని ఆవేదన వ్యక్తంచేశారు.

గురుకులాల నిర్వహణ విషయంలో ప్రభుత్వ తీరును ఎండగట్టాలని సూచించారు. విద్యార్థుల ఓవర్సీస్ సాలర్‌షిప్స్ విడుదల చేయకపోవడం, వైద్యరంగంలో దిగజారుతున్న ప్రమాణాలు తదితర ప్రజా సమస్యలపై ప్రభుత్వాన్ని ఎండగట్టాలని పిలుపునిచ్చారు. ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ ప్రయోజనాలు, డీఏలు, పీఆర్సీ అమలు కోసం ఉద్యోగ సోదరుల పక్షాన సభలో ప్రభుత్వాన్ని నిలదీయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికలకు ముందు మహిళలకు ఇచ్చిన హామీలను నెరవేర్చేలా కొట్లాడాలని సూచించారు. దళితబంధు నిలిపివేతపై ప్రభుత్వాన్ని ప్రశ్నించాలని పిలుపునిచ్చారు.

# సారూ..మీరే ముందుండి పోరాడాలె



హైదరాబాద్, మార్చి 11 తెలంగాణ వ్యాప్తంగా బోర్ల రామిరెడ్డి అంటే తెలియని వారు ఉండరు. ఉమ్మడి రాష్ట్రంలో బోర్లు వేసీవేసీ విసిగి వేసారి చివరికి తన ఇంటిపేరునే బోర్ల రామిరెడ్డిగా మార్చుకున్న ఆ రైతు మంగళవారం తెలంగాణభవన్‌లో కనిపించాడు. పార్టీ ప్రజాప్రతినిధులతో కేసీఆర్ సమావేశం ఉన్నదని తెలుసుకొని నల్లగొండ జిల్లా ముషంపల్లికి చెందిన బైరెడ్డి రాంరెడ్డి తెలంగాణ భవన్‌కు వచ్చారు. ఆయనను బీఆర్‌ఎస్ నాయకులు గుర్తించి భవన్‌లోపల కూర్చోబెట్టారు. బీఆర్‌ఎస్ ఎల్పీ సమావేశం అయ్యాక కేసీఆర్ నేరుగా రామిరెడ్డి వద్దకు వచ్చి 'రామన్నా.. బాగున్నవా?' అంటూ ఆత్మీయంగా పలకరించి, యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఆ తర్వాత రామిరెడ్డి మాట్లాడుతూ 'రాష్ట్రంలో ఎవుసం పరిస్థితి మళ్ల మొదటికొచ్చింది. ఏం మంచిగలేదు. మళ్లీ ఫైట్ చెయ్యాలె. ఊర్లల్ల రైతుల అరిగోస పడుతున్నరు. మల్లా మీరే తండ్లాడాలె.మళ్ల ఉద్యమం చేయాల్సిన పరిస్థితిని ఈ కాంగ్రెసోళ్లు తీస్కచ్చిండ్రు. అప్పుడు సమైక్య పాలకులతో కొట్లాడినట్టు ఇప్పుడు కాంగ్రెసోళ్లతో కొట్లాడే పరిస్థితి తెచ్చింద్రు.. మా సాగర్ (నాగార్జునసాగర్) పరిస్థితి అంతంతమాత్రమే అయింది. ఏపీ సీఎం చంద్రబాబు కేంద్ర ప్రభుత్వాన్ని చేతిలో పెట్టుకున్నడు. కేఆర్‌ఎంబీ (కృష్ణా రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు)పై పెత్తనం చెలాయిస్తున్నడు. వాటాకు మించి నీళ్లు తీస్కపోతున్నా తెలంగాణ కాంగ్రెస్ నాయకులకు అడిగే దమ్ములేదు. పరిస్థితి ఇట్లనే ఉంటే రేపు హైదరాబాద్‌కు కూడా తాగునీళ్లు దొరకవు.సాగర్ నీళ్లన్నింటినీ ఒడగొట్టిచ్చింద్రు. ఖతం పట్టిచ్చింద్రు. సీఎంకు చిత్తశుద్ధి ఉంటే సుప్రీంకోర్టులో రిట్ పిటిషన్ వెయ్యాలె. కృష్ణాలో మా వాటా మాకే ఉండాలని కొట్లాడాలె. సార్ (కేసీఆర్) ఉన్నప్పుడు మా వాటా మాకిస్తవా? చస్తవా? అని గేటుకు తాళంపెట్టి నా నీళ్లు నాకే.. నీ నీళ్లు నీకే అని కొట్లాట పెట్టుకొని నీళ్లిచ్చిండు. పదేండ్లు రైతులు ఏ కష్టం లేకుంట ఉన్నరు. ఇప్పుడు పరిస్థితి మొదటికచ్చింది' అని ఆవేదన చెందాడు.

సాయి సూర్య తెలుగు దిన పత్రిక
బుధవారం 12 మార్చి 2025

# యాచారంలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో రిలే నిరాహార దీక్షలు

**గ్రూప్ 1, గ్రూప్ 2, గ్రూప్ 3, ఫలితాలను వెంటనే నిలిపివేయాలి**

**విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు కాళ్ల జంగయ్య డిమాండ్**

**ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మూలిమహేష్**



యాచారం సూర్య న్యూస్ ( మార్చి 11):. పద్మశ్రీ అవార్డు గ్రహీత మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు ఎమ్మార్పీఎస్ ప్రజాసంఘాల ఆధ్వర్యంలో యాచారం మండల కేంద్రంలో మంగళవారం రిలే నిరాహార దీక్షలు చేపట్టారు . ఈ నిరాహార దీక్షలను విహెచ్పిఎస్ రాష్ట్ర అధ్యక్షుడు కాళ్ల జంగయ్య ప్రారంభించాడు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గ్రూప్1, గ్రూప్ 2, గ్రూప్ 3 ఫలితాలను వెంటనే నిలిపివేయాలని డిమాండ్ చేశారు. నిలిపివేయని ఎడల కాంగ్రెస్ ప్రభుత్వం మూల్యం చెల్లించుకోక తప్పదని ఆయన హెచ్చరించారు. ముఖ్యమంత్రి వెంటనే నిర్ణయం తీసుకోకపోతే యాచారం మండల కేంద్రంలో దిష్టిబొమ్మ దగ్ధం చేయడానికి సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఎఫ్ ఇబ్రహీంపట్నం డివిజన్ ఉపాధ్యక్షుడు తోట్ల బాలరాజ్, ఎమ్మెస్ పి మండల అధ్యక్షుడు బోడ ముత్యాలు, ఎమ్మార్పీఎస్ అధికార ప్రతినిధి మస్కు యాదగిరి, మంద లింగం, కందుకూరి కొండల్, మస్క్ మహేష్ కుమార్, చెక్క సతీష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు మస్కు నరసింహ, మొండి గౌరెల్లి సర్పంచ్ బండి మీద కృష్ణ, మేడిపల్లి సర్పంచ్ బోడ కృష్ణ, జోగు కృష్ణ, యాచారం జంగయ్య, యాచారం ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు మస్కు మహేందర్, ఎండి సలీం, దేరంగుల ఈశ్వర్ తదితరులు పాల్గొన్నారు,

# ప్రజాపక్షం విలేకరి దశరథకు ఘనంగా సత్కారం



యాచారం సూర్య న్యూస్ (మార్చి 11):. రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో సుమారు 25 సంవత్సరాల నుండి జర్నలిస్టు వృత్తిలో ఉంటూ, నీతి నిజాయితీగా నిస్వార్థంతో విధులు నిర్వహిస్తున్న దృఢ సంకల్పం ప్రజా సేవ చేస్తున్న ఇబ్రహీంపట్నం ప్రజాపక్షం దినపత్రిక విలేకరి గడ్డం దశరథ ను టీయూడబ్ల్యూజే ద్వితీయ మహాసభల సందర్భంగా రాష్ట్ర, జిల్లా నాయకులు దశరథను శాలువతో సత్కరించారు. నిత్యం ప్రజా సమస్యల పైన వార్తలను వెలికి తీసి ప్రజలను అక్షరంతో చైతన్యం చేయాలని సూచించారు. సీనియర్ జర్నలిస్టును జూనియర్ జర్నలిస్టులు ఆదర్శంగా తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో దేవులపల్లి అమర్, వై నరేందర్ రెడ్డి, కే శ్రీకాంత్ రెడ్డి, వీరాయత్ అలీ, సత్యనారాయణ, ఇబ్రహీంపట్నం జర్నలిస్టులు భూపాల్ రెడ్డి, చెరుకూరి మహేందర్, చెరుకూరి సదానందు, జెనిగే పాండు, పాండురంగారెడ్డి, శ్రీనివాస్ గౌడ్, సురేందర్, బాలు, శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా సుపరిపాల దినోత్సవ వేడుకలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 11 చింతపల్లి మండల పరిధిలోని పీకే మల్లేపల్లి గ్రామం లో మంగళవారం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఘనంగా విద్యార్థులు స్వపరిపాల దినోత్సవ కార్యక్రమాన్ని జరుపుకున్నారు. ఈ సందర్భంగా చిన్నారి విద్యార్థులు వివిధ పాత్రలలో పోషించి గ్రామ ప్రజలను ఎంతగానో ఆకట్టుకున్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ గా గౌతమ్ , జిల్లా విద్యాశాఖ అధికారిగా పి, దీక్షిత, పాఠశాల ప్రధానోపాధ్యాయురా లు గా సిహెచ్, శివాని,తాసిల్దార్ గా సాయికుమార్, ఎంపీడీవో గా పావని, మండల విద్యాశాఖ అధికారిగా వి,దీక్షిత వీరితోపాటు ఉపాధ్యాయ సిబ్బంది గా నందు, ఇందు, శశివర్ధన్, అర్జున్, సింధు, వినీష్ , రిత్విక్, శివాని, కౌశిక్ లు ఉపాధ్యాయ పాత్రలు పోషించారు. చిన్నారులు వారు పోషించిన పాత్రలు ఎంతగానో ఆకట్టుకున్నాయి అనంతరం వివిధ పాత్రలో పోషించిన విద్యార్థులకు బహుమతులు ప్రధానం చేశారు..ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు గణేష్, ఆర్ లక్ష్మి, ఎం.సుజాత, విద్యార్థిని విద్యార్థులు, పేరెంట్స్, గ్రామ పెద్దలు తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

# బోడంగిపర్తి గ్రామానికి చిట్యాల నుండి దేవరకొండ వరకు బస్సు సౌకర్యం కల్పించాలి

**సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం**

చండూర్ మార్చి 11 (సూర్య టుడే): బోడంగిపర్తి గ్రామానికి చిట్యాల నుండి దేవరకొండ వరకు బస్సు సౌకర్యం కల్పించాలని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండ శ్రీశైలం అన్నారు. మంగళవారం చండూరు మండల పరిధిలోని బోడంగిపర్తి గ్రామంలో సిపిఎం పోరుబాట కార్యక్రమంలో భాగంగా ప్రజా సమస్యలపై సర్వే నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, దేవరకొండ నుండి, ఉదయం 5 గంటలకు బయలుదేరి వయా చండూరు మీదుగా బోడంగపర్తి గ్రామానికి ఏడు గంటలకు చేరుకుని చిట్యాలకు పోయే విధంగా మళ్లీ సాయంత్రం చిట్యాల నుండి బయలుదేరి బోడంగి పర్తి గ్రామానికి మూడు గంటలకు చేరుకుని మళ్లీ దేవరకొండ పోయే విధంగా బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన అన్నారు. ఈ గ్రామంలో రేషన్ కార్డుల కోసం 500 పైగా దరఖాస్తు చేసుకున్నారని, ఇందిరమ్మ ఇండ్ల కోసం సుమారు 600 మంది, కొత్త పింఛన్ల కోసం 200 మంది దరఖాస్తు చేసుకున్నట్లు తెలుస్తుందని ఆయన అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయలేదని, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం తప్ప మిగతావి ఏవి అమలు చేయలేదని ఆయన అన్నారు. వేసవి వస్తుండడంతో గ్రామంలో నీటి ఎద్దడి సమస్య తలెత్తకుండా అధికారులు చూడాలని, ఇంకా అనేకమంది పేదలు రేషన్ కార్డుల కోసం, ఇందిరమ్మ ఇండ్ల కోసం, పింఛన్ల కోసం ఎప్పుడు వస్తాయని ఆశతో ఎదురుచూస్తున్నారని ఆయన అన్నారు. రైతాంగానికి నేటికీ సక్రమంగా రుణమాఫీ కాక, రైతు భరోసా రాక, సన్నధాన్యానికి బోనస్ ఇవ్వక రైతులు ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి చిట్యాల నుండి వయా మునుగోడు, బోడంగిపర్తి చండూరు, నాంపల్లి దేవరకొండకు పోయే విధంగా మళ్లీ సాయంత్రం ఇదే విధంగా ఈ గ్రామాల మీదుగా దేవరకొండ నుండి చిట్యాల కు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై పోరుబాట కార్యక్రమంలో ప్రజలు బాధలు పంచుకుంటున్నారని, ప్రజా సమస్యలను పరిష్కరించని యెడల ప్రజలను సమీకరించి ప్రజా ఉద్యమాలు చేపడతామని వారు హెచ్చరించారు. ఈ



కార్యక్రమంలో సిపిఎం చండూరు మండల కార్యదర్శి జెర్రిపోతుల ధనంజయ, సిపిఎం సీనియర్ నాయకులు చిట్టిమల్ల లింగయ్య, వెంకటేశం, రైతు సంఘం మండల కార్యదర్శి ఈరటి వెంకటయ్య, బోడంగిపర్తి గ్రామ శాఖ కార్యదర్శి గౌసియా బేగం, యాదయ్య, నరసింహ, గ్రామ ప్రజలు ముత్తయ్య, శంకర్, నవీన్ తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా రైతులకు ఇచ్చిన.. మాట తపోద్దు

**-సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ**

**-ఎన్నికల ముందు ఒక మాట.. ఎన్నికల తర్వాత మరొక్క మాట**

**-భూములు ఇవ్వకండి. సిపిఎం అండగా ఉంటాం**

**-ఎకరానికి 500 గజాల స్థలం కేటాయించాలని డిమాండ్**

**-సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య**

**-పార్టీలకతీతంగా కలిసి రండి.. పోరాడుదాం**

**-మార్చి 20, 21న సిపిఎం ఆధ్వర్యంలో కలెక్టరేట్ ముట్టడి**

**-సభ విజయవంతం**

యాచారం సూర్య న్యూస్ ( మార్చి 11):. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఫార్మా రైతులకు ఇచ్చిన మాటను తప్పొద్దని సిపిఎం రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ అన్నారు. మంగళవారం మండల పరిధిలో కురుమిద్ద గ్రామములో ఫార్మాసిటీ రైతుల అవగాహన సదస్సును సిపిఎం మండల కార్యదర్శి ఆలంపల్లి నరసింహ అధ్యక్షతనతో ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా నేతలు మాట్లాడుతూ.. ఫార్మాసిటీ పేరుతో 19500 ఎకరాల భూమిని రైతుల దగ్గర తక్కువ ధరతో కొనుగోలు చేసి గత ప్రభుత్వం మోసం చేసిందన్నారు. 2500 ఎకరాల భూమి 800 మంది రైతుల దగ్గర భూములు బలవంతంగా భూసేకరణ ఆపేయాలని డిమాండ్ చేశారు. రైతులకు న్యాయబద్ధంగా కోర్టులు కూడా అనుకూలంగా చెప్పిన, ప్రభుత్వం రైతులను ఇబ్బంది పెట్టడం దుర్మార్గమని ఆయన ప్రశ్నించారు. రైతుల భూములను రికార్డుల్లో ఎక్కించకుండా, రైతుబంధు, రైతు బీమా రైతు భరోసా రాకుండా ఎన్ని రోజులు ఆపుతారో ఆపండి చూద్దామని ఆయన సవాలు విసిరారు. ఫార్మా రైతులు భూములు ఇవ్వకండి, జీవనాధారానికి సంబంధించిన సాగు భూములను అమ్ముకోకండి సిపిఎం అండగా ఉంటుందని రాష్ట్ర కార్యదర్శి జాన్ వెస్లీ భరోసా ఇచ్చారు. ఎన్నికల కాకముందు ఒక మాట, అధికారానికి వచ్చిన తర్వాత మరో మాట మార్చడం కాంగ్రెస్ పార్టీ ముఖ్యమంత్రి, మంత్రులు , ఇబ్రహీంపట్నం ఎమ్మెల్యే ను తప్పు పట్టారు. భూమి మీద హక్కులన్నీ రైతులవి, కానీ ప్రభుత్వం రైతుల మీద భయపెట్టి భూములు సేకరిస్తే సహించబోమని ఘాటుగా విమర్శించారు.

సిపిఎం జిల్లా కార్యదర్శి పగుడాల యాదయ్య మాట్లాడుతూ.. ఇబ్రహీంపట్నం నియోజకవర్గం లో యాచారం మండలంలో ప్రజలు రైతులందరూ వ్యవసాయాన్ని కాపాడాలని కోరారు. ఫార్మాసిటీ వద్దు, పోర్టు సిటీ వద్దని చెప్పారు. సిపిఎం రాష్ట్ర కార్యదర్శి తమ్మినేని గారి నాయకత్వంలో ఫార్మసిటికి వ్యతిరేకంగా పాదయాత్రను గుర్తు చేశారు. రైతులను భూములు అమ్ముకోవద్దని ఆనాడే చెప్పడం జరిగిందన్నారు. కానీ కొంతమంది బ్రోకర్ల ద్వారా మాటలు నమ్మి ప్రభుత్వంతో కుమ్మక్కై రైతులు మోసపోయారని గుర్తు చేశారు. నాడు నేడు ఎప్పుడైనా సిపిఎం పార్టీ అండగా ఉంటుందని సిపిఎం నేతలు భరోసా ఇచ్చాను. ఆంధ్ర కర్ణాటక తమిళనాడు రాష్ట్రాలలో అసైన్మెంట్, భూదాన్, సర్టిఫికెట్లకు ఆ



రాష్ట్ర ప్రభుత్వాలు పట్టాలు పంపిణీ కార్యక్రమాన్ని చేపడితే, తెలంగాణ రాష్ట్రంలో సిపిఎం అనేక పోరాటాల ద్వారా సాధించిన భూములను గత ముఖ్యమంత్రి కేసీఆర్, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గుంజుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతుల పక్షాన సిపిఎం పార్టీ పోరాడుతుందని వాగ్దానం చేశారు. లాటి దెబ్బలైనా, జైలుకెళ్లినా సరే ఫార్మా రైతులకు అండగా ఉంటాం, టిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, టిడిపి ప్రభుత్వాలు, నాయకులు కార్యకర్తలు మోసం చేశారని చెప్పారు. కానీ పార్టీలకతీతంగా సిపిఎం పోరాటాలు చేసి ఉద్యమంలో పాల్గొనాలని పిలుపునిచ్చారు. మార్చి 20 ,21న సిపిఎం రాష్ట్ర ఆదేశాల మేరకు జిల్లా నాయకత్వంలో రెండు రోజులు పాదయాత్ర ఉంటుందని ఫార్మా రైతులు వేలాదిమంది కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు రామ్ చందర్, బి మధుసూదన్ రెడ్డి, మండల కమిటీ సభ్యులు పి అంజయ్య. లాయర్ అరుణ్ కుమార్, పి బ్రహ్మయ్య, పి వెంకటయ్య, తాగు నాయక్, ఏ జంగయ్య, లాజర్, విప్లవ కుమార్, డి పెద్దులు, జగన్, పంది శ్రీను ప్రజానాట్యమండలి కళాకారుడు భూషణ్ తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి, ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి, మంత్రుల చిత్రపటానికి పాలాభిషేకం

**రూ. లక్ష రుణమాఫీ పట్ల సర్వత్ర హర్షం**

**స్థానిక ఎమ్మెల్యే రాజ్ గోపాల్ రెడ్డి చేనేతలకు చేస్తున్న కృషి పట్ల కృతజ్ఞతలు**


చండూర్ మార్చి 11 (సూర్య టుడే): చేనేతలకు లక్ష రూపాయలు రుణ మాఫీ చేస్తూ ప్రభుత్వం జీవో విడుదల చేసిన సందర్భంగా మంగళ వారం చేనేత పరిరక్షణ సేవా సమితి (సి.పి.ఎస్) ఆధ్వర్యంలో చండూరు మున్సిపల్ చౌరస్తాలో ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి, సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుల చిత్రపటాలకు పాలాభిషేక కార్యక్ర మం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా మాజీ సర్పంచ్ కోడి గిరిబాబు, ట్రస్మా జిల్లా అధ్యక్షుడు, గాంధీజీ ఫౌండేషన్ చైర్మన్ డాక్టర్ కోడి శ్రీనివాసులు మాట్లాడుతూ చేనేతల పట్ల ప్రభుత్వం చిత్తశుద్ధితో ముందుకు వెళుతుందని తెలిపారు. ఎమ్మెల్యే కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి ఎప్పటికప్పుడు కృషి చేస్తూ కార్మికులకు అండగా నిలుస్తున్నారని తెలిపారు. భవిష్యత్తులోనూ కార్మికుల సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని తెలిపారు. అనం తరం అందరూ కలిసి పాలాభిషేకం కార్యక్రమాన్ని చేపట్టారు. ఈ కార్యక్రమంలో సహకార సంఘం ప్రధాన కార్యదర్శి కర్నాటి శ్రీనివాసులు, సిపిఎస్ నాయకులు రాపోలు జగదీష్, కార్మిక సంఘం ఉపా ధ్యక్షులు జూలూరు వెంకటేశం, బొల్ల వెంకటేశం, చిట్టిపోల్ వెంకటేశం, కోశాధికారి వర్కాల విజయ్, రాపోలు జగదీష్,




ప్రధాన కార్యదర్శి దూస గణేశ్, ప్రచార కార్యదర్శి సంగెప్ మల్లేష్, సంగెపు గణపతి, యువజన సంఘం అధ్యక్షుడు గంజి గంగాధర్, గంజి అశోక్, శ్రీకాంత్, రావిరాల రాజు, శివరాజు, ఏషాల మహేష్, తిరందాస్ ఆంజనేయులు, ఏలే సుధాకర్, నందు, వీరేశం, సత్తయ్య, శ్రీనాథ్ రాఘవేంద్ర, రవి, పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కరెన్సీ నోట్ల పై అంబేద్కర్ ఫోటో ముద్రించాలి

## మార్చి 26 న చలో ఢిల్లీ ధూంధాం కు కవులు కళాకారులు కదలిరడి - కాటేపాక శంకర్



చండూర్ మార్చి 11 (సూర్య టుడే): రిజర్వు బ్యాంక్ అఫ్ ఇండియా స్ఫూర్తి ప్రదాత డా బి ఆర్ అంబేద్కర్ ఫోటోను కరెన్సీ నోట్ల పై ముద్రిం చాలని మార్చి 26 న ఢిల్లీలో వందలాది కళాకారులచే " ధూం దాం " నిర్వహిస్తున్నాం ఈ న్యాయమైన డిమాండ్ లక్ష్యాసాదనకై సంపూర్ణ మద్దతూ ఇస్తూ యొక్క కార్యక్రమానికి రాజ్యసభ, పార్లమెంటు సభ్యులు రాజకీయ పార్టీల అధ్యక్షులు పాల్గొంటున్నారని నల్లగొండ పంచతంత్ర పార్క్ లో లో కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి జాతీయ అధ్యక్షులు డా జేరిపోతుల పరశురామ్ పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ కార్యక్రమానికి కరెన్సీ పై అంబేద్కర్ ఫోటో సాధన సమితి నల్లగొండ జిల్లా అధ్యక్షులు కాటేపాక శంకర్ మాట్లాడుతూ 1921 లో ఇంపీరియల్ బ్యాంకు కుప్పకూలినప్పుడు "రూపాయి దాని సమస్య పరిష్కార మార్గం" అనే పుస్తకాన్ని వ్రాసి హిల్టాన్ యాంగ్ కమిషన్, రాయల్ కమిషన్, బ్రిటిష్ ప్రభుత్వానికి ఇవ్వడం వల్ల 1927 ఏర్పడిన సైమన్ కమిషన్ ఇది వాస్తవాన్ని గ్రహించి 1935 ఏప్రిల్ 1 న రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండి యా ఏర్పడింది అంటే అది అంబేద్కర్ కృషి వల్ల నాడు అంబేద్కర్ లేకుంటే నేడు రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా లేదు ఆ మహనీయుని ఫోటోను కరెన్సీ నోట్లపై ముద్రించడం లేదు అంటే ఆయన విస్మరిం చడమే చరిత్రను వక్రీకరించడమే అవుతుంది. వారి యొక్క త్యాగాలను వారి చరిత్రను కనుమరుగు చేస్తున్నారాని ఆవేదన వ్యక్తం చేశారు.

భారత రాజ్యాంగం మీద ప్రమాణం చేస్తున్న పాలకులు అంబేద్కర్ పట్ల భారత రాజ్యాంగం పట్ల ఏమాత్రం చింత సిద్ధి ఉన్న కరెన్సీ నోట్లపై అంబేద్కర్ ఫోటో ముద్రించాలని మార్చి 10 నుండి జరుగుతున్న పార్లమెంటు సమావేశాల్లో రాజ్యసభ, పార్లమెంట్ సభ్యులు పార్లమెంట్లో మాట్లాడాలని కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తీసుకు రావాలని డిమాండ్ చేశారు.

ఈ యొక్క కార్యక్ర మంలో ఉమ్మడి నల్లగొండ జిల్లాప్రధాన కార్యద ర్శి పాలడుగు అంజి కె.వి.పి.ఎస్. నల్గొండ జిల్లా కార్యదర్శి పాలడుగు నాగార్జున మహిళా విభాగం రాష్ట్ర నాయకురాలు మల్లిక స్వరం రాజీవ్ సీత, దివ్య, మేదరి కిరణ్, ఈర్ల కిరణ్, బోగరి వెంకన్న, ప్రమోద్, అనూష పిడుగు ఆశీర్వాదం జంజల సురేష్ గడ్డం రాజు తదితరులు పాల్గొన్నారు.

# నియోజకవర్గ వ్యాప్తంగా లో వొల్టేజ్ సమస్య లేకుండా చూడాలి

## లో వొల్టేజ్ సమస్య ను సత్వరమే పరిష్కరించి పంటలు ఎండిపోకుండా చూడాలి

## ఫోన్లో విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడిన కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి



చండూర్ మార్చి 11 (సూర్య టుడే): లో వొల్టేజ్ సమస్య వల్ల పంటలు ఎండిపోతు న్నాయని గట్టుప్పల్ మండలానికి చెందిన కొందరు రైతులు హైదరాబాదులో ని నివాసంలో మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డిని కలిసి విన్నవించారు. రైతుల సమస్యను విన్న రాజ్ గోపాల్ రెడ్డి వెంటనే విద్యుత్ శాఖ అధికారులతో మాట్లాడి లో వోల్టేజ్ సమస్యను సత్వరమే పరిష్కరించాలన్నారు. ఎండలు తీవ్రమవుతున్న నేపథ్యంలో పంటలు ఎండిపోకుండా కాపాడాలని విద్యుత్ అధికారులను కోరారు. నియోజకవర్గ వ్యాప్తంగా మండలాల వారీగా ఎక్కడెక్కడ లో వోల్టేజ్ సమస్యలు ఉన్నాయనే పూర్తి సమాచారం స్థానిక నాయకుల ద్వారా సేకరించి సత్వరమే పరిష్కరిస్తామని రైతులకు హామీ ఇచ్చారు.

# విద్యార్థులు పదవ తరగతి పరీక్షల ప్రణాళిక రూపొందించుకోవాలి

## పి ఆర్ ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చెల్లం పాండురంగారావు.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 11 మంగళవారం గుర్రంపోడు ఆదర్శ పాఠశాలలో పదవ తరగతి విద్యార్థులకు పి ఆర్ ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో లాస్ట్ మెటీరియల్ బుక్ పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా పిఆర్ఆర్ ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురంగారావు హాజరై ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 10వ తరగతి విద్యార్థులు పరీక్షలకు ప్రణాళిక రూపొందించుకొని ఎలాంటి భయాందోళనకు గురికాకుండా పరీక్షలు రాసి మంచి ఫలితాలు సాధించాలన్నారు విద్యార్థులు చెడును తుంచేసి మంచిని అలవర్చుకొని లక్ష్యం వైపు పయనించాలన్నారు. తల్లిదండ్రుల శ్రమను గురువుల నమ్మకాన్ని వమ్ము చేయకుండా చదవా లని, విద్యార్థి తన కాళ్ళ మీద నిలబడాలంటే చదువు ఏకైక మార్గం అని దానికోసం పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కృషి చేస్తుందని ఆయన పేర్కొన్నారు. రాష్ట్రంలో ఐదు జిల్లాలలో 50 పాఠశాలలో 3000 మంది విద్యార్థులకు రాష్ట్రస్థాయి విషయ నిపుణులచే రూపొందించబడిన మెటీరియల్ పి ఆర్ ఆర్ ఫౌండేషన్ కొంతమంది వెలివేషన్ సహకా రంతో 500 లు మ్యాథమెటిక్స్ తో ప్రారం భమై మూడు వేల మెటీరియల్ ఇంగ్లీష్ మ్యాథమె టిక్స్ సైన్స్ మూడు సబ్జెక్టులతో విద్యార్థులకు అందిం చడం జరుగుతుందని ఇప్పుడున్న పరిస్థి తుల్లో పేరుకుపోయిన విష సంస్కృతిని చెడు వ్యసనాలను పారదోలడానికి మెటీరియల్ తో పాటు ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి విద్యార్థులలో మార్పు తీసుకురావడమే పి ఆర్ ఆర్ ఫౌండేషన్ లక్ష్యమని చైర్మన్ చేల్లం పాండురంగా రావు అన్నారు.

భవిష్యత్తులో ఈ మెటీరియల్ ఎక్కువమంది విద్యార్థులకు చేరువ ఏవిధంగా కృషి చేస్తామని జనవరి నెలలో రాష్ట్ర మహిళా శిశు సంక్షేమ శాఖ, పంచాయతీరాజ్ శాఖ మాత్యులు సీతక్క చేతుల మీదుగా ఆవిష్కరించి నేటితో మెటీరి యల్ పంపిణీ కార్యక్రమం పూర్తి చేయడం జరిగిం దని, విద్యార్థులకు విద్యతో పాటు సాంస్కృతిక రంగంలో కూడా చైతన్య పరచడానికి ఫౌండేషన్ ముందంజలో ఉంటుందని ఆయన అన్నారు. అనంతరం ఫౌండేషన్ చైర్మన్ చేల్లం పాండురం గారావు పాఠశాల ప్రిన్సిపల్ రాగిణి చేతుల మీదుగా విద్యార్థులకు మెటీరియల్ అందించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు విజయేందర్, సురేష్ ,స్వరూప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# పి.ఆర్.టి.యు.మండల ప్రధాన కార్యదర్శి గా నక్క వెంకటేశ్వర్లు నియామకం



చండూర్ మార్చి 11 (సూర్య టుడే): పి.ఆర్.టి.యు. గట్టుప్పల్ మండల ప్రధాన కార్యదర్శిగా నక్క వెంకటేశ్వర్లు అనోషమేట్ అధ్యక్షులుగా కాసాల శ్రీనివాస్ రెడ్డి నియామకం అయ్యారు. పి. ఆర్.టి.యు. జిల్లా అధ్యక్షులు ఫణికుమర్ కి నియామక పత్రాలను అందజేశారు. పి.ఆర్.టి.యు. ప్రధాన కార్యదర్శి నక్క వెంకటేశ్వర్లు మాట్లాడుతూ తనను గట్టుప్పల్ మండల ప్రధాన కార్యదర్శిగా నియమించిన ఒదుకు జిల్లా అధ్యక్ష కార్యదర్శులైన ఫణి కుమార్, జానారెడ్డి టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి కి కృతజ్ఞతలు తెలియజేశారు. మండలం లోని ఉపాధ్యాయులందరికీ అందుబాటులో వుంటూ టీచర్ ఎమ్మెల్సీ శ్రీపాల్ రెడ్డి సహకారంతో ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తానని తెలిపారు.

# యాదాద్రి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామిని సన్నిధిలో టి పి సి సి సెక్రెటరీ, దంపతులు

## స్వామినిదర్శించుకున్న టీపీసీసీ సెక్రటరీ ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ దంపతులు



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి 11) షాద్ నగర్ పట్టణానికి చెందిన కాంగ్రెస్ పార్టీ నాయకుడు టిపిసిసి సెక్రెటరీ ఆళ్లగడ్డ ప్రవీణ్ యాదవ్ దంపతులు మంగళవారం యాదా ద్రి శ్రీ లక్ష్మి నర్సింహా స్వామి నీ దర్శించుకున్నరు.శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆశీస్సులతో తెలంగాణ రాష్ట్ర ప్రజలు మరియు షాద్ నగర్ నియోజకవర్గ ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో ఆయురారోగ్యాలతో ఉండాలని అలాగే ఎంఎల్ఏ వీర్లపల్లి శంకర్ ఆధ్వర్యంలో షాద్ నగర్ నియోజకవర్గం మరింత అభివృద్ధి చెందాలని టీపీసీసీ సెక్రటరీ ఆలుగడ్డ ప్రవీణ్ యాదవ్ దంపతులు తెలిపారు. తెలంగాణ తిరుపతిగా పేరు పొందిన యాదాద్రి శ్రీ యాదగిరి గుట్ట లక్ష్మి నర్సింహా స్వామి దేవాలయం ఎంతో మహిమగలది అని భక్తులు కోరిన కోర్కెలు వెంటనే తీరుస్తుంది అని ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో ప్రభుత్వం తరపున తిరుపతి తరహాలో ఆలయానికి ఎండోమెంట్ కమిటీ ఏర్పాటు జరుగుతుంది అని తెలిపారు.


# నిబంధనలకు విరుద్ధంగా వ్యవహారిస్తే ఇటుక బట్టీల యజమానులపై చర్యలు తప్పవు

## లిమైనింగ్ శాఖఏడి సామెల్ జాకప్.



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చ్ 11 ఇటుక బట్టీల వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తప్పవని మైనింగ్ శాఖ ఏడి సామెల్ జాకప్ పేర్కొన్నారు. చింతపల్లి మండల పరిధిలోని నసర్లపల్లి గ్రామం చుట్టుపక్కల ఇటుక బట్టీల వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా బట్టీలను నడుపుతున్నారని గత రెండు రోజుల క్రితం గ్రామ ప్రజలు ఇటుక బట్టిల నిర్వహణపై హైదరాబాద్ నాగార్జునసాగర్ రహదారిపై వాహనాలను ఆపి పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమానికి దిగారు. దీంతో జిల్లా అధికారులు గ్రామ ప్రజలు ఇచ్చిన ఫిర్యాదుల మేరకు మంగళవారం నసర్లపల్లి గ్రామ సరిహద్దుల్లోని ఇటుక బట్టీలను మైనింగ్ శాఖ ఏడి సామెల్ జాకప్, మండల తాసిల్దార్ రమాకాంత్ శర్మ, చింతపల్లి ఎంపీడీవో సుజాత, ఆర్ ఐ సునీత తో పాటు పలు శాఖల అధికారులు ఫీల్డ్ ఎంక్వయిరీ చేపట్టారు. గ్రామ పరిసర ప్రాంతాలను పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇటుక బట్టీల వ్యాపారస్తులు ప్రభుత్వ నిబంధనలు పాటించి వ్యాపారాలు చేసుకోవాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా వ్యవహరించినట్లయితే కఠిన చర్యలు తప్పువన్నారు. గ్రామ పంచాయతీ అనుమతులు, మైనింగ్ శాఖ అనుమతులు లేకుండా ఇటుక బట్టీలు ఏర్పాటు చేస్తే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వీరి వెంట నసర్లపల్లి గ్రామ ప్రజలు, పలు శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఈనెల 12 నుండి 18 వరకు శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు



చింతపల్లి, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 11 గత రెండు వందల అరవై సంవత్సరాలకు పూర్వం చింతపల్లి మండల పరిధిలోని తీదేడు ( వెంకటం పేట ) గ్రామ శివారులోని శ్రీశ్రీశ్రీ భవాని రామలింగేశ్వర స్వామి దేవాలయం నెలకొల్ప బడి ఉంది. పూర్వీకుల కాలం నుండి నేటి వరకు స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు ప్రతి ఏటా అత్యంత వైభవోపేతంగా కన్నుల పండుగగా స్వామి వారి కళ్యాణ మహోత్సవం సామూహిక సత్యనారాయణ స్వామి వ్రత ఉత్సవ కార్యక్రమాలు అభిషేకాలు, ఆలయ ప్రదక్షిణలు, హెూలీ, రథోత్సవ కార్యక్రమాలను గ్రామ పెద్దలు జరుపుతూ వస్తున్నారు. అందులో భాగంగానే ఈనెల 12వ తేదీ నుండి 18వ తేదీ వరకు స్వామివారి బ్రహ్మోత్సవ కార్యక్రమాలు, జాతర జరపనున్నారు. 12న బుధవారం రాత్రి శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామిని ఊరేగించి ఒంటిగంటకు గుట్టపై స్వామివారి విగ్రహాలు తరలించుట. 1.30 రాత్రి కామ దహనం, 13వ తేదీ స్వామివారికి అభిషేకాలు, సత్యనారాయణ స్వామి వ్రతాలు, 14న శుక్రవారం ఉదయం స్వామి వారికి అభిషేకాలు, రాత్రి భజన కార్యక్రమం, 15వ తేదీన శనివారం అభిషేకాలు, వ్రతాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, 16వ తేదీన స్వామివారికి అభిషేకాలు, వ్రతాలు, సాయంత్రం 6:30 కు శ్రీ శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వార్షిక శాంతి కళ్యాణం, మహా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించనున్నారు, 17వ తేదీ సోమవారం వన భోజనాలు, 18వ తేదీ మంగళవారం ఉదయం 6:30 కు స్వామి వారి రథోత్సవం ( తేరు) అనంతరం గ్రామంలో వసంతోత్సవ హెూలీ సాయంత్రం 5.30 కు మంగళహారతి తీర్థప్రసాదాల వితరణ కార్యక్రమాలు నిర్వహించబడతాయని ఆలయ కమిటీ నిర్వాహకులు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు జిల్లా అధికారులు, దేవరకొండ ఎమ్మెల్యే నేనావత్ బాలునాయక్, నియోజకవర్గ మాజీ ప్రజా ప్రతినిధులు, దేవరకొండ మాజీ ఎమ్మెల్యే రామావత్ రవీంద్ర కుమార్, మండల అధికారులు హాజరు కానున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ బ్రహ్మోత్సవ కార్యక్రమాలకు వేలాదిగా భక్తులు తరలివచ్చి స్వామివారి దీవెనలు పొందాలన్నారు. ఈ బ్రహ్మోత్సవాల సందర్భంగా పలువురు ప్రముఖులు విచ్చేయుచున్న సందర్భంగా గ్రామంలో చింతపల్లి ఎస్ ఐ బి. యాదయ్య ఆధ్వర్యంలో తగిన పోలీస్ బందోబస్తు కార్యక్రమాలు నిర్వహించనున్నారు.

సూర్య
తెలుగు దిన పత్రిక
బుధవారం 12
మార్చి 2025

## బెంగళూరు మోడల్ స్కూల్లో బోర్ వేయించాలని అధికారులకు ఆదేశాలు జారి

**జిల్లా కలెక్టర్ సి. నారాయణరెడ్డి.**

రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 11 రంగా రెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం బొంగ్లూరు గ్రామంలోని మోడల్ స్కూల్లో త్రాగు నీరు రాక ఇబ్బందులు పడుతున్న విద్యార్థినులకు జిల్లా కలెక్టర్ సి. నారాయణ రెడ్డి భరోసా ఇచ్చారు.మంగళ వారం కలెక్టర్ ప్రకటనలో తెలుపుతూ ఇబ్రహీంపట్నం మండలం బొంగ్లూరు గ్రామంలోని మోడల్ స్కూల్లో త్రాగునీరు కోసం విద్యార్థులు ఇబ్బందులు పడుతున్న విషయం అందిన వెంటనే కలెక్టర్ స్పందించి బుధ వారం రోజు బోర్ డ్రిల్ వేపించాలని 3 లక్షల రూపాయలను మంజూరు చేస్తూ అధికారులకు ఆదేశించారు. విద్యనభ్యసించే విద్యార్థినిలు కనీస వసతులు లేకుండా ఎక్కడ కూడా ఇబ్బందులు పడకూడదని అన్నారు. ఇరిగేషన్ అధికారులతో ఫోన్ లో మాట్లాడి విద్యార్థులకు, హాస్టల్ కి కావాల్సిన బోరు (డ్రిల్) బుధవారం సాయంత్రం లోపు పూర్తి చేయాలని ఆదేశించారు.
బోర్ వెల్ డ్రిల్లింగ్ కు సంబంధిత అధికారులు అందరూ పాల్గొని సమస్యను పరిష్కరించాలని అధికారులకు తెలిపారు.

## అడవి పందుల దాడిలో టమాట తోట ధ్వంసం



మంచాల, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 11 మంచాల మండలం ఆరుట్ల గ్రామానికి చెందిన మొద్దు జగన్ మోహన్ రెడ్డికి సంబందించిన 1-20 ఎకరాల వ్యవసాయ భూమిలో సోమవారం రాత్రి అడవి పందుల దాడికి నష్టపోయిన టమాట తోటను సందర్శించిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి. వ్యవసాయ శాఖ అధికారులు కృష్ణ మోహన్, లింగుస్వామి.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఇట్లాంటి అడవి జంతువుల నుండి పంటలను కాపాడలంటే ప్రభుత్వం రైతుతులకు సోలార్ ఫిన్షింగ్ సబ్సిడీ ద్వారా ఇప్పించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని, దాదాపు లక్ష రూపాయల వరకు నష్టపోయిన రైతులకు ప్రభుతం అన్ని విధాలుగా ఆదుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు పాండాల శ్రీనివాస్, దసరమోని భాస్కర్, బత్తుల రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## 24వ వార్డులో సీసీ రోడ్డుకు ఎమ్మెల్యే భూమి పూజ



షాద్ నగర్ సూర్య టుడే న్యూస్ ప్రతినిధి (మార్చి11): షాద్నగర్ మున్సిపాలిటీ పరిధి లోని 24 వ వార్డులో గల మల్లికార్జున కాలనీలో సీసీ రోడ్డు పనులకు ఎమ్మెల్యే వీర్ల పల్లి శంకర్ మంగళవారం భూమి పూజ చేశారు. పదిల క్షల వ్యయంతో పురపాలిక నిధులతో ఈ రహదారి పనులను చేపట్టడం జరుగుతుంది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ... పట్టణ అభివృద్ధికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. పురపాలిక మాజీ చైర్మన్ అగ్గనూరు విశ్వం, మార్కెట్ వైస్ చైర్మన్ బాబర్ ఖాన్, మాజీ కౌన్సిలర్ నందీశ్వర్, మాజీ కౌన్సిలర్ విజయ్ కుమార్, అందే మోహన్, కాలనీవాసులు నాగిళ్ళ భవాని, మాణిక్యం, మల్లికార్జున అప్ప, మటన్ శివకుమార్, నవీన్ కుమార్, రాజేష్, ఆర్ యన్ రవీందర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులకు పరీక్ష సామాగ్రిని అందజేసిన యునైటెడ్ ఫ్రెండ్స్ యూత్




ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి 11 ఇబ్రహీంప ట్నం కేంద్రంలోని బాలి కల జిల్లా పరిషత్ ఉన్న త పాఠశాలలో పదవ తరగతి పరీక్షలు రాయ బోయే విద్యార్థిని విద్యా ర్థులకు సంబంధించిన సామాగ్రిని అందజేసిన యునైటెడ్ ఫ్రెండ్స్ సభ్యులు. విద్యార్థినీ, విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత శిఖరాలు అధిరోహించాలని యునైటెడ్ సభ్యులు కోరారు.ఈ కార్యక్రమంలో గర్ల్స్ హై స్కూల్ ప్రిన్సిపల్, విద్యార్థిని విద్యార్థులు,ఉపాధ్యాయులు, యునైటెడ్ ఫ్రెండ్స్ కమిటీ సభ్యులు కృష్ణ, రాజేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఉద్యమకారులకు ఎమ్మెల్సీ ప్రకటించినందుకు హర్షం వ్యక్తం

**తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోసుపల్లి వీరేష్ కుమార్.**



ఇబ్రహీంపట్నం, సూర్య టుడే న్యూస్ ప్రతినిధి మార్చి11
ఇబ్రహీంపట్నం మండలం ఉప్పరిగూడ గ్రామంలో మంగళవారం ఒకటో వార్డులో సిసి రోడ్లు నిర్మాణం పనులు ప్రారంభించిన నేపథ్యంలో త కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ బోసు పల్లి వీరేష్ కుమార్ మాట్లాడుతూ
ఎమ్మెల్సీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ తన అభ్యర్థులను ఖరారు చేసిందని అందరూ భాగంగా ఉద్యమకారులకు పెద్దపీట వేసిందని. అద్దంకి దయాకర్ (ఎస్సీ), విజయశాంతి (బీసీ)కి అవకాశం ఇచ్చిందన్నారు. ఈ మేరకు ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి కేసీ వేణుగోపాల్ ఆదివారం సాయంత్రం ఉత్తర్వులు జారీ చేశారన్నారు. మొత్తం ఐదు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగనుండగా.. ఇందులో నాలుగు అధికార పార్టీ కాంగ్రెస్ కు వచ్చే అవకాశం ఉంది. పొత్తుధర్మంలో భాగంగా ఒక సీటును మిత్రపక్షం సీపీఐకి కేటాయించిందని వీరేశం హర్షం వ్యక్తం చేశారు. తెలంగాణ ఆవిర్భావం కోసం శాయశక్తులా కృషి చేసిన ఉద్యమకారులను కేసీఆర్ ప్రభుత్వం విస్మరించిందని, కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం వారి సేవలను గుర్తించి పెద్దపీట వేసి న్యాయం చేసిందని తెలంగాణ ఉద్యమకారుడు, కాంగ్రెస్ జిల్లా జనరల్ సెక్రెటరీ వీరేశం అన్నారు. ఈ కార్యక్రమంలో పోరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, జమ్మిడి ధర్మారెడ్డి, మదుపు వెంకటేష్, కె. నరసింహ్మా, పోరెడ్డి మహేందర్ రెడ్డి ,ఎన్నుప్రభాకర్ రెడ్డి, పోరెడ్డి మోహన్ రెడ్డి, ఓరుగంటి రాజు, నరాల సూరి,ఎన్ను జంగారెడ్డి,



## నిజామాబాద్ మార్కెట్‌కు పోటెత్తిన పసుపు



**- గిట్టుబాటు ధరలు ఇవ్వడం లేదని రైతుల ఆందోళన**
**500 తగ్గించి కొనుగోలుకు వ్యాపారుల మెలిక**
**చేసేది లేక ఆమోదించిన రైతులు**

నిజామాబాద్,మార్చి10: నిజామాబాద్‌లోని మార్కెట్ యార్డుకు పసుపు పోటెత్తింది. 50 వేల బస్తాలకు పైగా అమ్మకానికి పసుపు రావడంతో రైతులతో మార్కెట్ యార్డ్ మొత్తం సందడిగా మారింది. కనీస మద్దతు ధరతో కొనుగోలు చేపట్టాలని డిమాండ్ చేస్తూ.. రైతులు పెద్ద ఎత్తున ఆందోళన చేపట్టారు. మార్కెట్ యార్డ్ ముట్టడించి అక్కడి నుంచి బస్టాండ్ వరకు భారీ ర్యాలీ తీశారు. బస్టాండ్ ఎదుట రెండు గంటల పాటు ధర్నా చేపట్టారు. దీంతో.. నిన్న పసుపు కొనుగోళ్లు నిలిచిపోయాయి. జాయింట్ కలెక్టర్ నేతృత్వంలో వ్యాపారులు రైతులతో జరిపిన చర్చల ముగిశాయి. కటాఫ్‌కు 500 ధర తగ్గిస్తే పసుపు యథావిధిగా కొనుగోలు చేస్తామంటూ వ్యాపారులు తేల్చిచెప్పడంతో చేసేదేమీ లేక రైతులు ఒప్పుకున్నారు. దీంతో.. క్వింటాకు 500 ధర తగ్గిస్తూ, క్వింటాల్ పసుపు 9500 రూపాయలకు కొనుగోలు కొనసాగుతున్నాయి. ఈ క్రమంలోనే మార్కెట్ యార్డుకు పసుపు రైతులు పోటెత్తారు. పసుపు కొనుగోళ్లపై రైతులు అసంతృప్తి వ్యక్తం చేశారు. సీజన్ ప్రారంభం నుంచి క్వింటాల్‌కు 2 వేలకు పైగా ధర పతనం అయ్యిందని పసుపు రైతులు ఆవేదన వ్యక్తం చేశారు. గత సంవత్సరం క్వింటాల్‌కు రూ.18000 వరకు ధర పలుకగా.. ఈసారి రూ. 10వేల లోపు కనీస ధర పలుకుతుండటంతో రైతులు ఆందోళన చెందుతున్నారు. నాణ్యత వంకతో ధరలు తగ్గుతున్నాయని మార్కెట్ చైర్మన్ చెబుతుండటంపై రైతులు తప్పు పట్టారు. వ్యాపారులు, మార్కెట్ కమిటీ అధికారులు కుమ్మక్కయ్యారని రైతు సంఘాల నేతలు మండిపడుతున్నారు. పసుపునకు కనీస మద్దతు ధర చెల్లించాలని, దళారుల మోసాలకు అడ్డుకట్ట వేయాలని డిమాండ్ చేస్తూ సోమవారం నిజామాబాద్ ప్రధాన బస్టాండ్ వద్ద పసుపు రైతులు మెరుపు ధర్నా చేపట్టారు. వరుసగా రెండోరోజూ మంగళవారం ఆందోళనకు దిగారు. పసుపు బోర్డు వచ్చినా లాభం లేకుండా పోయిందని అన్నారు. రైతులను ప్రభుత్వం మోసం చేస్తుందని, పసుపు బోర్డు పేరుతో దగా చేస్తున్నారని నినాదాలు చేశారు. కలెక్టర్ వచ్చి సమాధానం చెప్పేంతవరకు ధర్నాను విరమించబోమని మొండికేశారు.నిజామాబాద్ మార్కెట్ యార్డ్ మొత్తం దళారులు, వ్యాపారుల చేతిలో ఉందని ఆరోపించారు. రైతులకు మద్దతు ధర ఇవ్వకుండా వ్యాపారులు సిండికేట్ గా ఏర్పడి ధరలు నిర్ణయిస్తున్నారని, మార్కెట్లో వచ్చిన పసుపునకు నాణ్యత లేదని వంక చూపుతూ రైతును నిండా ముంచుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. మార్కెట్ యార్డుకు పసుపు తీసుకొచ్చి వారం రోజులు గడుస్తున్నా కూడా పసుపు కొనడం లేదని ఆరోపించారు.

## ఆర్థిక బాధలతో కుటుంబం ఆత్మహత్య

హైదరాబాద్,మార్చి11: అప్పుల భారం తట్టుకోలేక ఓ కుటుంబం ఆత్మహత్య చేసుకోవడం కలకలం రేపింది. రియల్ వ్యాపారంలో వచ్చిన అప్పులు తట్టుకోలేక ఓ వ్యక్తి పిల్లలను చంపి భార్యతో సహా తానూ ఆత్మహత్య చేసుకున్నారు. కూతురు, కుమారుడిని చంపిన అనంతరం దంపతులు ఉరేసుకున్న సంఘటన హైదరాబాద్ లోని హబ్సిగూడలో జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం?.. కల్వకుర్తికు చెందిన చంద్రశేఖర్ రెడ్డి(45) తన భార్య కవిత(35), కుమారుడు విశ్వాన్ రెడ్డి(14), కుమార్తె శ్రీతరెడ్డి(15)లతో కలిసి హబ్సిగూడలో ఉంటున్నారు. ఓ ప్రైవేటు కాలేజీలో టీచర్ గా పని చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. ఆరు నెలల నుంచి ఉద్యోగం చేయకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎక్కువగా ఉన్నాయి.కుమారుడికి విషమిచ్చి అనంతరం కూతురు ఉరేసి చంపారు. అనంతరం దంపతులు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకన్నారు. ఒయు పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. సూసైడ్ నోట్ ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. తమ చావుకు ఎవరూ కారణం కాదు అని, వేరే మార్గం లేక తాము ఆత్మహత్య చేసుకున్నామని, క్షమించాలని, కెరీర్ లోనూ. శారీరకంగా, మానసికంగా సమస్యలు ఎదుర్కొంటున్నామని,
మధుమెహం, నరాలు, కిడ్నీ సంబంధిత వ్యాధులతో ఇబ్బంది పడుతున్నానని సూసైడ్ నోట్ లో చంద్రశేఖర్ పేర్కొన్నారు.

## ఆగమైపోతున్న.. తెలంగాన రైతన్న

**- నీళ్లు లేక..కరెంట్ రాక వ్యవసాయం అధోగతి**
**- మరోమారు కాంగ్రెస్‌పై మండిపడ్డ కెటిఆర్**



హైదరాబాద్,మార్చి11: కాంగ్రెస్ పాలనలో తెలంగాణ ఆగమైపోతున్నదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. సాగుకు సరిపడా నీళ్లు లేక, విద్యుత్ కోతలతో అన్నదాత బోరున విలపిస్తున్నా పట్టించుకునే నాథులు లేరని అన్నారు. చేతికొచ్చిన పంటలు ఎండిపోతుంటే రైతన్న తల్లడిల్లిపోతున్నాడు. ఏం చేయాలో దిక్కుతోచక కొందరు అన్నదాతలు ఆత్మహ త్యలు చేసుకుంటుంటే.. మరికొందరు కాంగ్రెస్ ప్రభుత్వంపై దుమ్మెత్తిపోస్తున్నారు. అన్నదాతల సమస్యలపై ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని కేటీఆర్ అన్నారు. అలంపూర్ నుండి ఆదిలాబాద్ వరకు అశ్వారావుపేట నుండి జహీరాబాద్ వరకు వ్యవసాయం తిరోగమనం లో ఉందన్నారు. సాగునీళ్లు లేక పంటలు ఎండిపోతున్నయ్.. రైతుల గుండెలు మండిపోతున్నాయని పేర్కొన్నారు. కాంగ్రెస్ వచ్చింది.. కరువును తెచ్చిందని కేటీఆర్ ఆవేదన వ్యక్తం చేశారు. కేసీఆర్ పాలనలో నడి ఎండకాలంలోనూ చెరువులు మత్తళ్లు దుంకాయని కేటీఆర్ గుర్తు చేశారు. నేడు అదే చెరువులు నీళ్లు లేక వెలవెలబోతున్నాయని మండిపడ్డారు. నాడు కాలువల నిండా నీళ్లతో ఏడాదికి రెండు పంటలు పండించుకునేందుకు కేసీఆర్ అండగా నిలిస్తే.. నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాజెక్టులను పడావుబెట్టి, నీళ్లను ఆంధ్రాకు వదిలి పంటలను ఎండబెడుతుందని ధ్వజమెత్తారు. బీఆర్ఎస్ హయాంలో సమయానికి రైతుబంధు, 24 గంటల ఉచిత కరంటు, సాగునీళ్లు, విత్తనాలు, ఎరువులు, పంటల కొనుగోళ్లతో రైతు కంటినిండా నిద్ర, కడుపు నిండా సంతోషంగా ఉన్నాడని కేటీఆర్ గుర్తు చేశారు. 15 నెలల కాంగ్రెస్ పాలనలో రైతుభరోసా రాదు, సాగునీళ్లు ఇవ్వరు, కరంటు ఇవ్వరు,

## సంపాదకీయం

# చట్టసభలను చులకన చేయడం తగదు !

చట్టసభలకు ఎన్నికైన వారు..సభకు, ప్రజలకు జవాబుదారీగా ఉండాలి. ఎన్నికల్లో ప్రజలు ఇచ్చిన తీర్పునకు అనుగుణంగా నడుచుకోవాలి. సభలో ప్రజల పక్షాన నిలబడాలి. హోదాతో సంబంధం లేకుండా నడుచుకునేలా చూసుకోవాలి. అయితే తెలుగు రాష్ట్రాల్లో విచిత్ర పరిస్థితి నెలకొంది. ప్రతిపక్షహోదా కలిగిన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ చట్టసభలకు రావడం లేదు. సభలో ప్రజాసమస్యలపై చర్చించడం లేదు. ప్రతిపక్ష హోదా ఉన్నా కూడా యాన సభకు రాకుండా మొహం చాటేస్తున్నారు. పదేళ్లపాటు సిఎంగా పని చేసిన కెసిఆర్ విపక్షానికి పరిమితం కావడంతో ఇక ప్రజలతో పనేం అన్న విధంగా వ్యవహరిస్తున్నారు. ఈ ప్రభుత్వం బాగా పనిచేయడం లేదని, ఇక అంతు తేలుస్తానని బయటనుంచి మాట్లాడుతున్నారు. కానీ సభకు వచ్చి సమసయలను ప్రస్తావించడం, తన ప్రభుత్వ హయాంలో జరిగిన మంచిచెడులను చర్చించడం జరగడం లేదు. ఇది ఓ రకంగా ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. అలాంటప్పుడు జీతభత్యాలు తీసుకోరాదు. నిజానికి ప్రజాప్రతినిధులకు జీతభత్యాలు, పెన్షన్లపై చర్చించాలి. వారికి కోట్లాది రూపాయలు చెల్లించాల్సిన అవసరమేముందో తేల్చాలి. ప్రజలు పన్నుల రూపంలో కట్టిన డబ్బుతో వారు సుఖాలు అనుభవిస్తున్నారు. ఇకపోతే ఎ.పి అసెంబ్లీలో జగన్ మోహన్ రెడ్డికి ప్రతిపక్ష నేత హోదా ఇచ్చే అంశం మీద ఆసక్తికర చర్చ జరుగుతున్న విషయం తెలిసిందే. ప్రతిపక్షహోదా ఇస్తే తప్ప సభకు రానని మూర్ఖంగా వాదించడం జగన్‌కే చెల్లింది. 11 సీట్లతో ప్రతిపక్ష హోదా రావాలంటే రాదు. దానికి సభా సంప్రదాయాలు, నియమాలు ఉన్నాయి. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా, గతంలో ఎంపిగా పనిచేసిన జగన్ చట్టాల గురించి తెలుసుకోకుండా సభకు రానని చెప్పడం ఎన్నుకున్న ప్రజలను అవమానించడం తప్ప మరోటి కాదు. ప్రతిపక్షహోదా ఉన్న కెసిఆర్ రావడం లేదు..విపక్ష హోదా లేదు కనుక రాను పో అని జగన్ అంటున్నారు. ఇలాంటి నేతలను నమ్ముకుంటే ప్రజలు నట్టేట మునగడం ఖాయం. జగన్‌కి ప్రతిపక్ష హోదా ఇవ్వాలా వద్దా అనేది రాజకీయ నిర్ణయం కాదు. ఈ విషయంలో పార్లమెంటరీ సంప్రదాయాలు ఏం చెబుతున్నాయో పరిశీలించాలి. పార్లమెంటులో లేదా, అసెంబ్లీలో రాజకీయ పార్టీగా గుర్తింపు పొందాలంటే కొన్ని నిబంధనలు పాటించాలి. రాజకీయ పార్టీగా గుర్తింపు పొందితే, ఆ పార్టీ పార్లమెంటు లేదా అసెంబ్లీ ప్రాంగణంలో కొన్ని వసతులు పొందడానికి వీలుంటుంది. ఇటువంటి గుర్తింపు సభాపతి నుంచి వస్తుంది. ఎన్నికల సంఘం దగ్గర రాజకీయ పార్టీగా నమోదు చేసుకొని ఎన్నికల్లో పోటీ చేస్తాయి రాజకీయ పార్టీలు. అటువంటి పార్టీలకు చట్టసభలో ఒక సీట్ వున్నా అవి పార్లమెంటులో రాజకీయ పార్టీలుగానే కొనసాగుతాయిగానీ సభాధ్యక్షుడి గుర్తింపు వుండదు. సభాధ్యక్షుడి గుర్తింపు పొందితేనే సభా ప్రాంగణంలో కార్యాలయానికి గది కేటాయింపు వంటి వసతుల కల్పనకు అవకాశం ఉంటుంది. స్పీకర్ ఆధ్వర్యంలో పనిచేసే బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశాలకు పిలుపు వస్తుంది. వసతుల కల్పనకు నిబంధనలు వేరుగా ఉంటాయి. దీనికి సంబంధించి పార్లమెంటులో మూడు నిబంధనలు పొందుపరిచారు. వాటినే అసెంబ్లీల్లో పాటిస్తున్నారు. కనీసం పదిశాతం సీట్లు పొందిన వారికే విపక్షపార్టీగా గుర్తింపు దక్కుతుంది. గత పార్లమెంటులో కాంగ్రెస్ పార్టీకి విపక్షహోదా దక్కలేదు. అది కావాలని ఆ పార్టీ పట్టుబట్టలేదు. ఫలితంగా పది సంవత్సరాలు లోక్‌సభలో ప్రతిపక్ష నేత అన్న వ్యవస్థ లేకుండా గడిచింది. 2014లోనూ, 2019 లోనూ కాంగ్రెస్ పార్టీ అతి పెద్ద ప్రతిపక్ష పార్టీగా ఉన్నప్పటికీ దానికి పదో వంతు సంఖ్యా బలం లేదు. పదో వంతు సంఖ్యా బలం లేనప్పుడు ప్రతిపక్ష గ్రూప్‌గా గుర్తిస్తారుగాని ప్రతిపక్ష పార్టీగా గుర్తించక పోవటం గతంలో కూడా జరిగింది. 1984లో ఇందిరా గాంధీ హత్యానంతరం జరిగిన ఎన్నికల్లో లోక్‌సభలో అతి పెద్ద ప్రతిపక్షంగా ఏ జాతీయ పార్టీ నిలువలేదు. ప్రాతీయ పార్టీ అయిన తెలుగు దేశానికి ప్రతిపక్ష గ్రూప్ అన్న గుర్తింపు దక్కింది. అయితే చట్టంలో ప్రతిపక్ష నేతగా గుర్తింపు పొందాలంటే పదో వంతు సభ్యులుండాలన్న నిబంధన అన్నది సంప్రదాయంగా వస్తున్న నిబంధన మాత్రమే.

1977లో మొదటిసారి ప్రతిపక్ష నాయకుడు అనే వ్యవస్థ ఏర్పడింది చట్టం ద్వారా. అయితే 1977లో అప్పటి జనతా ప్రభుత్వం ప్రవేశపెట్టిన చట్టం ప్రతిపక్ష నాయకుడిగా గుర్తింపునకు కనీస సభ్యుల సంఖ్యను సూచించలేదు. సభలో అధికారపార్టీని వ్యతిరేకించే పార్టీలలో ఎక్కువమంది సభ్యులుండే పార్టీనేతను ప్రతిపక్ష నేతగా సభాధ్యక్షులు గుర్తిస్తారని పేర్కొన్నది. సభలో అధికార పక్షాన్ని వ్యతిరేకించే ప్రతిపక్ష పార్టీలు సమాన సంఖ్యా బలం కలిగి వుంటే ఏ పార్టీ నేతను ప్రతిపక్ష నాయకుడుగా గుర్తించాలనేది ఆ యా పార్టీల స్థితిగతుల ఆధారంగా సభాధ్యక్షుడు నిర్ణయిస్తారు. ఆ విధంగా సభాధ్యక్షుడి గుర్తింపు పొందిన ప్రతిపక్ష నేతకు కొన్ని సదుపాయాలు కల్పిస్తారు.

సభ లోపల వెలుపలా కూడా. జీత భత్యాలు, వాహనం, సహాయ సిబ్బంది, అధికారిక నివాసం మొదలైనవి వస్తాయి.. ప్రతిపక్ష నేతకు కాబినెట్ మంత్రి హోదా కల్పించటం ఒక సంప్రదాయంగా వస్తున్నది. అయితే ఇక్కడ ముఖ్యమైన అంశం ఏమిటంటే ఒక పార్టీకి చట్టసభలో గుర్తింపు పొందటానికి అవసరమైన సభ్యులే లేకపోతే, అలాంటి పార్టీ నాయకుడికి ప్రతిపక్ష హోదా ఇచ్చే ప్రసక్తే లేదనేది 2014లో నాటి లోక్‌సభ స్పీకర్ తేల్చేశారు. ఇది రాజకీయపరమైన నిర్ణయం. ఈ వాదన 2014లో తెర మీదకు వచ్చింది.

ఆ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి పదో వంతు సభ్యులు కూడా లేరు. కాంగ్రెస్ పార్టీ దానిమీద ఏమీ రాద్ధాంతం చెయ్యలేదు. సభా కార్యకలాపాలకు దూరంగానూ లేదు. ప్రతిపక్ష నాయకుడిని సంప్రదించవలసిన ప్రతి సందర్భంలోను అప్పుడు కాంగ్రెస్ పార్టీ లోక్‌సభాపక్ష నేత అధీర్ రంజన్ చౌదరిని ప్రభుత్వం సంప్రదించింది.

# బిజెపిలో అప్పుడే కదనోత్సాహం

## కాంగ్రెస్ లక్ష్యంగా రాజకీయ పోరాటం- రానున్న స్థానిక ఎన్నికల్లో గెలుపే లక్ష్యం




హైదరాబాద్,మార్చి11 ఎమ్మెల్సీ ఎన్నికల ఫలితాల తర్వాత తెలంగాణ రాజకీయ పరిణామాలు
తమకే అనుకూలమన్న భ్రమలో కమలం నేతలు ఉన్నారు. ఇదే క్రమంలో రాష్ట్రానికి చేయాల్సిన కేంద్ర సాయంపైనా వాదప్రతివాదనలు సాగుతున్నాయి. అలాగే రానున్న రోజుల్లో మారబోతున్నాయా అనే చర్చ మొదలైంది. కరీంనగర్, నిజామాబాద్, ఆదిలాబాద్, మెదక్ పట్టభద్రుల స్థానంలో కాంగ్రెస్ ఓడి, బీజేపీ గెలవడంతో ఇక తెలంగాణలో రానున్నది తమ ప్రభుత్వమే నంటూ కమలం నేతలు ధీమాలో ఉన్నారు. బిఆర్ఎస్, బిజెపిలు కుమ్మక్కయాయయని మరోవైపు కాంగ్రెస్ ఆరోపిస్తోంది. అయితే రానున్న స్థానిక ఎన్నికలతో పాటు, జిహెచ్ఎంసిలు పాగా వేయాలని బిజెపి ఉవ్విళ్లూరుతోంది. ఈ ప్రభుత్వంపై ఏడాది కాలంలోనే ప్రజలు అసంతృప్తితో ఉన్నారని బీజేపీ ప్రచార చేస్తోంది. బిజెపికి కొత్త సారథిని ఎంపిక చేయాల్సి ఉంది. అప్పుడే పార్టీలో కొంత చలనం రాగలదని కూడా అంటున్నారు. ఈటెల, రఘునందన్ రావు, డికె అరుణల మధ్య పోటీ నడుస్తోంది. ఇందులో ఈటెల, అరుణలు ఆదినుంచి బిజెపి నేతలు కారన్నవ ఇషయం గుర్తించాలి. మరోవైపు ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీఆర్ఎస్ మద్దతుతో బీజేపీ గెలుపొందిందని, రెండు పార్టీలు కలిసి తమపై కుట్ర చేసినా తమకు గణనీయమైన సంఖ్యలో ఓట్లు వచ్చాయని కాంగ్రెస్ నేతలు చెప్పుకుంటున్నారు. అయితే బిజెపి, బిఆర్ఎస్ కలసినా కాంగ్రెస్‌ను ఏమీ చేయవని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. కాంగ్రెస్‌లో మీనాక్షి నటరాజన్ వచ్చాక మార్పు వస్తుందా అన్నది కూడా చర్చ సాగుతోంది. వీరిందరినీ ఒక్కతాటిపైకి తెస్తారా అన్నది చూడాలి. మూడు ఎమ్మెల్సీ స్థానాలకు ఎన్నికలు జరగ్గా.. రెండుచోట్ల బీజేపీ అభ్యర్థులు విజయం సాధించారు. పోటీచేసిన ఒక స్థానంలో కాంగ్రెస్ పరాజయం చవిచూసింది. ఓవైపు బీఆర్ఎస్ పోటీకి దూరంగా ఉంది. తెలంగాణ ప్రజలు కాంగ్రెసను నమ్మడం లేదని, రానున్న రోజుల్లో తామే ప్రత్యామ్నాయం అంటూ కమలం నేతలు చెప్పుకొస్తున్నారు. ఈక్రమంలో ఎమ్మెల్సీ ఎన్నికల్లో విజయం ద్వారా బీజేపీ బలపడిందా.. రానున్న రోజుల్లో తెలంగాణలో బీజేపీ ప్రభుత్వం ఏర్పడనుందా.. తెలంగాణలో రాజకీయ పరిణామాలు మారబోతున్నాయా.. మార్పులు వస్తే భవిష్యత్తులో ఏ రాజకీయపార్టీకి కలిసొస్తుందనే చర్చ జరుగుతోంది. ఎమ్మెల్సీ ఎన్నికల్లో గెలుపుతో బీజేపీ శ్రేణులు మంచి ఉత్సాహంతో ఉన్నారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో ఇదే ఊపుతో పనిచేసేందుకు హైకమాండ్ కార్యాచరణ సిద్ధం చేసినట్లు తెలుస్తోంది. రానున్న స్థానిక సంస్థల ఎన్నికలతో పాటు జీహెచ్ఎంసీ ఎన్నికల్లో సత్తా చాటడం ద్వారా రానున్న అసెంబ్లీ ఎన్నికల నాటికి కాంగ్రెస్‌కు తాము మాత్రమే ప్రత్యామ్నాయమనే అభిప్రాయం ప్రజల్లో వచ్చేలనే పక్కా ఎ÷—లాన్‌తో బీజేపీ నేతలు ముందుకెళ్తున్నారు. అయితే ఇది బీజేపీకి అంత ఈజీ కాదనే అభిప్రాయాన్ని కొందరు రాజకీయ విశ్లేషకులు వ్యక్తం చేస్తున్నారు. గతంలో దుబ్బాక, హుజురాబాద్ ఉప ఎన్నికల్లో గెలవడంతో పాటు జీహెచ్ఎంసీలో సత్తా చాటిన బీజేపీ అసెంబ్లీ ఎన్నికల నాటికి చతకిలపడింది. రాష్ట్ర అధ్యక్షుడి మార్పుతో బీజేపీ రన్నింగ్ రేసులో వెనక్కి వెళ్లిపోయిదనే ప్రచారం జరిగింది. దీంతో2023 తెలంగాణ శాసనసభ ఎన్నికల్లో బీజేపీ 8 శాసనసభస్థానాలను గెలుచుకుంది. ఆ తర్వాత జరిగిన లోక్‌సభ ఎన్నికల్లో అనూహ్యంగా పుంజుకుని, 8 ఎంపీ స్థానాలను కైవసం చేసుకుంది. తాజాగా రెండు ఎమ్మెల్సీ స్థానాలు గెలవడం బీజేపీకి ప్లస్ పాయింట్‌గానే చెప్పుకోవచ్చు. ప్రస్తుతం తెలంగాణలో గతంతో పోలిస్తే బీఆర్ఎస్ బలం కొంతమేరకు తగ్గిందనే చర్చ సాగుతోంది. బీజేపీ బలపడుతున్నప్పటికీ
రానున్న రోజుల్లో కాంగ్రె స్‌ను ఓడించే స్థాయిలో ఆ పార్టీ బలం పెంచు కోగలదా.. లేకుంటే బీఆర్ఎస్ తన బలాన్ని పెంచు కుని కాంగ్రెస్‌కు సవాల్ విసురుతుందా అనేది వేచి చూడాలి.

# మరో బాదుడుకు సిద్దమవుతున్న కేంద్రం

### యూపిఐ చెల్లింపులపై ఛార్జీలు విధించే యోచన

న్యూఢిల్లీ,మార్చి11 యూపీఐ ఆధారిత డిజిటల్ చెల్లింపులు ఇప్పుడు అందరూ అలవాటు పడ్డారు. ప్రజలు నగదు లావాదేవీలను పక్కన పెట్టారు. మోడీ పిలుపుతో అంతా ఆన్‌లైన్‌లకు అలవాటు పడ్డారు. ప్రస్తుతం ఇలాంటి యూపీఐ, రూపే డెబిట్ కార్డులతో చేసే లావాదేవీలపై వ్యాపారులపై ఎలాంటి ఛార్జీల భారం లేదు. అయితే, త్వరలోనే ఈ లావాదేవీలపైనా మర్చెంట్ ఛార్జీలను విధించాలని కేంద్రం
యోచిస్తున్నట్లు సమాచారం. ఈమేరకు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ పలు జాతీయ మీడియా కథనాలు వెల్లడించాయి. ఇప్పటికే జిఎస్టీ తదితర భారాలు తప్పడం లేదు. బ్యాంకు లావాదేవీలపైనా భారం పడుతోంది. ఇవి చాలవన్నట్లుగా ఇప్పుడు యూపిఐ పేమెంట్లపై మోడీ దృష్టి పడిందని అర్థం చేసుకోవచ్చు. రానున్న రోజుల్లో పెద్ద వ్యాపారులు యూపీఐ ఆధారిత చెల్లింపులకు ఛార్జీలు చెల్లించే అంశాన్ని కేంద్రం పరిశీలిస్తోందని కథనాలు పేర్కొన్నాయి. వార్షిక ఆదాయం రూ.40లక్షలపైన ఉండే వ్యాపారులకు యూపీఐ చెల్లింపులపై మర్చెంట్ డిస్కౌంట్ రేట్ ను తిరిగి తీసుకురావాలని ప్రతిపాదిస్తూ బ్యాంకింగ్ ఇండస్ట్రీ ప్రతినిధులు ఇటీవల కేంద్రానికి అధికారిక ప్రతిపాదన పంపారు. దీనిపై కేంద్రం సానుకూలంగా స్పందించిందని ఓ బ్యాంకర్ వెల్లడించినట్లు మీడియా కథనాలు పేర్కొన్నాయి. 'వీసా, మాస్టర్‌కార్డ్ వంటి డెబిట్ కార్డులు, ఇతర క్రెడిట్ కార్డులతో చేసే చెల్లింపులకు పెద్ద వ్యాపారులు





ఎండీఆర్ ఛార్జీలు చెల్లిస్తున్నారు. అలాంటప్పుడు వారు యూపీఐ, రూపే డెబిట్‌కార్డు ఆధారిత లావాదేవీలకు ఎందుకు ఛార్జీలు కట్టకూడదు?' అని సదరు బ్యాంకర్ ప్రశ్నించారు. కేంద్రం కూడా ఈ అంశాన్ని పరిగణనలోకి తీసుకుందని తెలిపారు. అయితే, 'టైర్డ్ ప్రైజింగ్ సిస్టమ్' ఆధారంగా ఈ లావాదేవీలపై ఛార్జీలు విధించాలని కేంద్రం యోచిస్తున్నట్లు సమాచారం. అంటే.. రూ.40లక్షల్లోపు వార్షికాదాయం ఉండే వ్యాపారులు యూపీఐ చెల్లింపులను ఉచితంగానే స్వీకరించేలా ప్రభుత్వం నిర్ణయం తీసుకోనున్నట్లు తెలుస్తోంది.అయితే, ఈ ఛార్జీలను తిరిగి తీసుకురావడం వల్ల యూజర్లపై నేరుగా ఎలాంటి ప్రభావం ఉండబోదని తెలుస్తోంది. ఎందుకంటే ఈ లావేదేవీల కోసం యూజర్ల నుంచి ఎలాంటి ఛార్జీలు వసూలు చేయబోరు. కాకపోతే దీనివల్ల వ్యాపారులు మళ్లీ నగదు చలామణికి మొగ్గు చూపే అవకాశాలున్నాయని ఆర్థిక నిపుణులు అభిప్రాయ పడుతున్నారు. మూడేళ్ల ముందు వరకు యూపీఐ ఆధారిత చెల్లింపులకు వ్యాపారులు కొంతమొత్తం ఛార్జీలను బ్యాంకులకు కట్టాల్సి వచ్చేది. ఆయా లావాదేవీలను ప్రాసెస్ చేసేందుకు ఈ రుసుము చెల్లించేవారు. అది కూడా ఒక శాతం లోపే ఉండేది. అయితే, యూపీఐ చెల్లింపులపై ఈ ఎండీఆర్ ఛార్జీలను 2022లో కేంద్రం తొలగించింది. అనంతరం ఈ ప్రాసెసింగ్ ఖర్చులను భర్తీ చేసేందుకు బ్యాంకులు, ఫిన్‌టెక్ కంపెనీలకు కేంద్రం సబ్సిడీలు ఇస్తూ వస్తోంది. అయితే, ఈ ఏడాది బడ్జెట్‌లో ఈ సబ్సిడీని రూ.3500 కోట్ల నుంచి రూ. 437 కోట్లకు తగ్గించారు.

# డంకీ మార్గంలో వెళుతూ మృత్యువాత

### గుజరాత్‌కు చెందిన వ్యక్తి మృతి

అహ్మదాబాద్,మార్చి11 అక్రమంగా అమెరికాకు దొడ్డిమార్గంలో వెళ్తున్న భారతీయులను ఆ దేశం వెనక్కి పంపిస్తున్నప్పటికీ కొందరు దీనినే ఎంచుకుని ప్రమాదాల బారిన పడుతున్నారు. భారతీయులు అక్రమంగా ఇతర దేశాలకు వెళ్లడం మానుకోవాలని కేంద్ర ప్రభుత్వం సూచిస్తున్నప్పటికీ కొందరు ప్రమాదకరమైన డంకీ మార్గాల్లో అగ్రదేశానికి వెళ్లడానికి ప్రయత్నిస్తున్నారు. ఈనేపథ్యంలోనే తాజాగా గుజరాత్‌కు చెందిన ఓ వ్యక్తి కుటుంబంతో సహా డంకీ రూట్ లో అమెరికాకు వెళ్తూ మార్గమధ్యంలోనే ప్రాణాలు కోల్పోయిన ఘటన వెలుగు చూసింది. మృతుడిని గుజరాత్‌లోని సబర్‌కాంతా జిల్లాలోని మోయద్ గ్రామానికి చెందిన దిలీప్ పటేల్‌గా గుర్తించారు. దిలీప్ పటేల్ అమెరికాలో స్థిరపడాలనే ఆలోచనతో ఇటీవల ఓ ఏజెంట్‌ను సంప్రదించారు. తన భార్య, చిన్నారితో సహా ముగ్గురిని అమెరికా పంపడానికి రూ.కోటి చెల్లించాలని వారు కోరడంతో తమ భూమిని విక్రయించి.. వచ్చిన రూ.కోటి చెల్లించినట్లు స్థానికులు పేర్కొన్నారు. రెండు నెలల క్రితం అతడు కుటుంబంతో సహా టూరిస్ట్ వీసాపై దుబాయ్ వెళ్లి, అక్కడి నుంచి నికరాగ్వాకు వెళ్లాడు. అక్కడినుంచి డంకీ మార్గంలో ప్రయాణిస్తున్న సమయంలో మధుమేహ వ్యాధిగ్రస్తుడైన దిలీప్ అనారోగ్యానికి గురయ్యారు. ఆ సమయంలో అతడికి మందులు లభించకపోవడంతో అనారోగ్యం తీవ్రమై కోమాలోకి జారుకొని మృతి చెందాడని అధికారులు పేర్కొన్నారు. కాగా మృతుడి భార్యాబిడ్డలు అక్కడే చిక్కుకుపోయినట్లు తెలిపారు. ఈ సంఘటనపై తమకు ఎటువంటి సమాచారం అందలేదని స్థానిక పోలీసులు




వెల్లడించారు. మృతదేహాన్ని స్వదేశానికి తీసుకురావడానికి విదేశాంగ శాఖ సహాయం తీసుకుంటున్నామని పేర్కొన్నారు. అక్రమ వలసదారులపై అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ మొదటినుంచి కఠినంగా ఉంటున్నారు. ఆయన పదవీ బాధ్యతలు చేపట్టడంతో వారి గుర్తింపు, తరలింపు పక్రియను వేగవంతం చేశారు. ఈక్రమంలోనే ఇటీవల 104 మంది భారతీయులను సైనిక విమానంలో వెనక్కి పంపించిన సంగతి తెలిసిందే.

సాయి సూర్య
తెలుగు దిన పత్రిక
www.saisuryaa.com
బుధవారం 12
మార్చి 2025




# భారత్‌లో ఏఐ నిపుణులకు భారీ కొరత

న్యూఢిల్లీ: ప్రపంచ కృత్రిమ మేధ (ఏఐ) నిపుణుల హబ్‌గా ఎదిగేందుకు భారత్ సిద్ధంగా ఉందని బెయిన్ అండ్ కంపెనీ తాజా నివేదిక పేర్కొంది. కానీ, దేశంలో ఏఐ నిపుణుల కొరత పెరుగుతోందని, ఈ రంగంలో భారత పురోగతికి ఇది అవరోధంగా మారవచ్చని అభిప్రాయపడింది. 2027 నాటికి భారత ఏఐ రంగం 10 లక్షలకు పైగా నిపుణుల కొరతను ఎదుర్కొనవచ్చని అంచనా వేసింది. ఏఐ నిపుణులకు గిరాకీ పెరుగుతున్న నేపథ్యంలో భారత్ తన కార్మిక శక్తికి ఈ నైపుణ్యంలో శిక్షణ అందించాల్సిన తక్షణావసరాన్ని బెయిన్ అండ్ కంపెనీ నివేదిక నొక్కి చెప్పింది. మరో రెండేళ్లలో ఏఐ ఉద్యోగావకాశాలు నిపుణుల లభ్యతతో పోలిస్తే 1.5-2 రెట్ల స్థాయిలో ఉండవచ్చని అంటోంది. ఇది సవాలుతో పాటు అవకాశం కూడా.



# ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు శుభవార్త..

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు, పెన్షనర్లకు తీపికబురు. ఈ సంవత్సరం కేంద్ర ప్రభుత్వం హెూలీ కానుకగా అదిరిపోయే న్యూస్ చెప్పింది. మార్చి 14న జరిగే హెూలీ పండుగకు ముందే కేంద్ర ప్రభుత్వం డియర్‌నెస్ అలవెన్స్ డియర్‌నెస్ రిలీఫ్ పెంపుపై కీలక ప్రకటన జారీ చేసే అవకాశం ఉంది. విశ్వసనీయ సమాచారం ప్రకారం, రేపు బుధవారం, మార్చి 12న జరిగే కేబినెట్ సమావేశంలో దీనిపై ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి ఆమోదం లభిస్తే 1.2 కోట్ల మంది కేంద్ర ఉద్యోగులు, పెన్షనర్లకు ప్రయోజనం చేకూరుతుంది.



**అమల్లోకి వచ్చేదెప్పుడు..**

కేంద్ర ప్రభుత్వం సాధారణంగా సంవత్సరానికి రెండుసార్లు డీఏ, డీఆర్ పెంపుదలలను ప్రకటిస్తుంది. ఒకటి మార్చిలో, మరొకటి అక్టోబర్‌లో. మార్చిలో హెూలీ సమయంలో ప్రకటించిన పెంపు జనవరిలో నుంచి.. అక్టోబర్ దీపావళి సమయంలో ప్రకటించిన పెంపు జూలై నుంచి అమల్లోకి వస్తుంది. అయితే మార్చి 5,2025న న్యూఢిల్లీలో జరిగిన కేబినెట్ సమావేశంలో డీఏ పెంపుపై ఎటువంటి చర్చా జరగలేదు. చివరిసారిగా డీఏని జూలై 2024 లో 50% నుండి 53% కి పెంచారు. అంతకుముందు మార్చి 7, 2024న ని 46% నుంచి 50%కి పెంచుతూ కేబినెట్ ఆమోదించింది. ఈ విషయాన్ని హెూలీకి కొన్ని రోజుల ముందు మార్చి 25, 2024న అధికారికంగా ప్రకటించారు. ప్రభుత్వం ఇప్పుడు మళ్లీ కొత్తగా పెంపుపై ముందుకు వెళితే సవరించిన డీఏ, డీఆర్ రేట్లు జనవరి 2025 నుండి వర్తిస్తాయి.

**డీఏ ఎంత శాతం పెరుగుతుంది..**

డిసెంబర్ 2024 నాటి AICPI-IW డేటా ప్రకారం ఈసారి DA 2 పెరుగుతుందని అంచనా. 7వ వేతన సంఘం ప్రకారం ప్రభుత్వం అక్టోబర్ 16, 2024న DA, DR T 3 పెంచింది. జూలై 1, 2024 నుండి రెండూ 53%కి పెరిగాయి. ఇప్పుడు అందరి కళ్ళు తదుపరి పెరుగుదలపైనే ఉన్నాయి. జనవరి 2025లో ప్రభుత్వం 8వ వేతన సంఘం కోసం ప్రణాళికలను ప్రకటించింది. ఇది వచ్చే ఏడాది నాటికి అమలు చేయబడుతుందని భావిస్తున్నారు. అప్పటి నుండి ఉద్యోగులు, పెన్షనర్లు వేతనాలు,పెన్షన్లలో గణనీయమైన సవరణ జరుగుతుందని ఆశిస్తున్నారు.

# ఎయిర్ టెల్ సాయంతో స్టార్‌లింక్ భారత్‌లోకి ఎంట్రీ.. స్పేస్ ఎక్స్ కీలక డీల్






ఎలాన్ మస్క్ సారథ్యంలోని శాటిలైట్ ఇంటర్నెట్ సేవల సంస్థ స్టార్‌లింక్ భారత మార్కెట్లోకి ప్రవేశించే దిశగా కీలక ముందడుగు పడింది. భారత్‌లో కలిసి కార్యకలాపాలు నిర్వహించేందుకు ఎయిర్‌టెల్, స్పెస్ ఎక్స్‌తో కీలక ఒప్పందం కుదుర్చుకుంది. ఈ డీల్ ప్రకారం, స్టార్‌లింక్ పరికరాలను ఎయిర్‌టెల్ తన కేంద్రాల ద్వారా విక్రయించే అవకాశం ఉంది. అంతేకాకుండా స్టార్‌లింక్ సేవలను వ్యాపారవర్గాలకు కూడా అందుబాటులోకి తేవొచ్చు. స్టార్‌లింక్ సేవలు గ్రామణ పాఠశాలలు, ఆరోగ్య కేంద్రాలు, ఇతర మారుమూల ప్రాంతాలకు కూడా అందుబాటులోకి తెచ్చేందుకు ఇరు సంస్థలు ఒప్పందం కుదుర్చుకున్నాయి. ఎయిర్‌టెల్ నెట్వర్క్‌ను బలోపేతం చేసేందుకు స్టార్‌లింక్ సేవలను ఎలా వినియోగించుకోవాలి అనే అంశంపై కూడా ఇరు సంస్థలు దృష్టి పెట్టనున్నాయి. ఈ మేరకు ఎయిర్‌టెల్ ఓ ప్రకటన విడుదల చేసింది

"స్పేస్‌ఎక్స్ సంస్థతో కలిసి స్టార్‌లింక్ సేవలను ఎయిర్‌టెల్ కస్టమర్లకు అందించడం ఓ మైలురాయి. కొత్త తరం శాటిలైట్ కనెక్టివిటీని భారతీయులకు అందుబాటులోకి తెచ్చేందుకు ఎయిర్‌టెల్ కట్టుబడి ఉందనేందుకు ఇదో గొప్ప ఉదాహరణ" అని భారతీ ఎయిర్‌టె మానేజింగ్ డైరెక్టర్, వైస్ చైర్మన్ గోపాల్ విట్టల్ పేర్కొన్నారు.ఇరు సంస్థల మధ్య సహకారంతో భారత్‌లోని మారు మూల ప్రాంతాలకు కూడా వేగవంతమైన బ్రాడ్ బ్యాండ్ సేవలు అందించే సామర్థ్యం ఎయిర్‌టెల్‌కు వస్తుందని తెలిపారు. ప్రతి వ్యక్తి, సంస్థ, సమాజానికి నమ్మకమైన ఇంటర్నెట్ సేవలు అందుబాటులో ఉంటాయని పేర్కొన్నారు. భారతీయ కస్టమర్లకు మరింత అందుబాటు ధరల్లో సేవలు అందించేందుకు ఇది దోహదపడుతుందని అభిప్రాయపడ్డారు.

## ముంబైకి చేరుకున్న రోహిత్ శర్మ



దుబాయ్‌లో ఛాంపియన్స్ ట్రోఫీ 2025ని గెలుచుకున్న భారత జట్టు స్వదేశానికి చేరుకున్నాక గ్రాండ్ వెల్‌కమ్ ఉంటుందని క్రికెట్ ప్రేమికులు భావించారు. గత ఏడాది టీ20 వరల్డ్ కప్ నెగ్గిన అనంతరం భారత్‌కు చేరుకున్న రోహిత్ శర్మ సారథ్యంలోని జట్టుకు ఏ లెవెల్ లో ఘన స్వాగతం లభించిందో అందరూ చూశారు. అయితే ఈసారి అలాంటి సీన్ రిపీట్ అయ్యే అవకాశమే లేదు. వుమెన్ ప్రీమియర్ లీగ్ ఉండటంతో సెక్యూరిటీ ప్రాబ్లమ్ తలెత్తుతుందని ఆటగాళ్లకు గ్రాండ్ వెల్కమ్ లభించడం లేదు. మరోవైపు మరికొన్ని రోజుల్లో ఐపీఎల్ మొదలు కానుంది. దాంతో ఆటగాళ్లు తమ స్వస్థలాలకు వెళ్లి, వెంటనే ఐపీఎల్ టీమ్ తో కలిసి ప్రాక్టీస్ మొదలుపెట్టాల్సి ఉండటం మరో కారణంగా కనిపిస్తోంది. భారత జట్టు 12 ఏళ్ల తరువాత ఛాంపియన్స్ ట్రోఫీని కైవసం చేసుకుంది. భారత్ చివరగా ధోనీ కెప్టెన్సీలో 2013 ఛాంపియన్స్ ట్రోఫీని ముద్దాడింది. పుష్కరం కాలం తరువాత భారత్ ఈ మెగా ట్రోఫీని కైవసం చేసుకోవడంతో ఆటగాళ్లకు ఘన స్వాగతం ఉంటుందని క్రికెట్ లవర్స్ భావించారు. ముంబైలోని మెరైన్ డ్రైవ్, వాంఖడే స్టేడియంలో వారికి గ్రాండ్ రిసెప్షన్ లభిస్తుందని అంతా అనుకున్నారు. కానీ భారత ఆటగాళ్లు దుబాయ్ నుంచి వేర్వేరుగా బయలుదేరి స్వదేశానికి చేరుకుంటున్నారు. దుబాయ్‌లో జరిగిన ఐసిసి ఛాంపియన్స్ ట్రోఫీలో భారత జట్టును విజేతగా నిలిపిన కెప్టెన్ రోహిత్ శర్మ స్వదేశానికి తిరిగొచ్చాడు. రోహిత్ శర్మ సోమవారం రాత్రి ముంబైకి చేరుకున్నాడు. టోర్నీ ఆసాంతం దూకుడుగా ఆడేందుకు ప్రయత్నించిన రోహిత్ శర్మ మెరుపు ఆరంభాలు ఇచ్చి అంతే త్వరగా ఔటయ్యేవాడు. కానీ ఫైనల్లో మాత్రం జట్టు బ్యాటింగ్ బారాన్ని తన భుజాలపై మోశాడు.

స్కోరు వేగాన్ని పెంచే క్రమంలో రోహిత్ శర్మ (76) స్టంపౌట్ అయ్యాడు. కానీ తాను ఆడిన కెప్టెన్ ఇన్నింగ్స్ జట్టు విజయంలో కీలకపాత్ర పోషించింది. రోహిత్ శర్మ ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్‌గా నిలిచాడు. శ్రేయాస్ అయ్యర్ (62 బంతుల్లో 48) కీలక ఇన్నింగ్స్ తో మరోసారి ఆకట్టుకున్నాడు. ఆదివారం జరిగిన ఫైనల్లో మొదట బ్యాటింగ్ చేసిన న్యూజిలాండ్ 7 వికెట్ల నష్టానికి 251 పరుగులు చేసింది. భారత్ మరో 6 బంతులు మిగిలుండగానే 4 వికెట్ల తేడాతో ఉత్కంఠ పోరులో విజయం సాధించింది. తద్వారా భారత జట్టు మూడో ఛాంపియన్స్ ట్రోఫీ టైటిల్‌ను సాధించింది.

# జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ఉచితం!!




ఇండియన్ ప్రీమియర్ లీగ్ 18వ ఎడిషన్ ఈ నెల మూడో వారంలో, 2025 మార్చి 22 నుంచి ప్రారంభం అవుతుంది. ఇప్పటి వరకు ఐసీసీ ఛాంపియన్స్ ట్రోఫీ ? మజాను ఆస్వాదించిన క్రికెట్ ప్రియులు, ఇప్పుడు ఐపీఎల్ కొత్త సీజన్‌పై దృష్టి పెట్టారు. క్రికెట్ అభిమానుల కోసం, ముకేష్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ జియో 100 రూపాయల రీఛార్జ్ ప్లాన్‌ను పరిచయం చేసింది. కొన్నాళ్ల క్రితం లాంచ్ అయిన ఈ కొత్త ప్లాన్ "డేటా ఓన్లీ" రీఛార్జ్ ప్యాక్. దీనిలో 100 రూపాయల రీఛార్జ్‌తో మీకు 5 జీబీ డేటా, 90 రోజుల జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ ? లభిస్తుంది. డేటా ప్రయోజనాలతో కూడిన ఈ ప్యాక్ ప్రస్తుతం జియో రీఛార్జ్ ఫ్లాట్‌ఫామ్ లో అందుబాటులో ఉంది. జియో సినిమా %ు% డిస్నీ హాట్‌స్టార్ విలీనం తర్వాత, రిలయన్స్ జియో తన అన్ని రీఛార్జ్ ప్లాన్‌ల నుంచి బేసిక్ జియో సినిమా బెనిఫిట్‌ను తొలగించింది. ఈ నేపథ్యంలో, మార్చి 22 నుంచి ప్రారంభమయ్యే 18వ సీజన్ ఫీవర్‌ను మీరు మిస్ కాకూడదు అనుకుంటే జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ తీసుకోవాలి. ఈ ప్యాక్ తీసుకుంటే 90 రోజులు చెల్లుబాటు గడువు ఉంటుంది. దీనిలో యూజర్‌కు మొత్తం 5 జీబీ హై స్పీడ్ ఇంటర్నెట్ లభిస్తుంది.5 జీబీ పరిమితి అయిపోయిన తర్వాత కూడా డేటా అందుబాటులో ఉంటుంది. కాకపోతే, అప్పుడు ఇంటర్నెట్ వేగం 64 కేబీపీఎస్ కు పరిమితం అవుతుంది. జియో 100 రూపాయల ప్రీపెయిడ్ ప్లాన్‌ను బడ్జెట్ ఫ్రెండ్లీ ప్లాన్ అని చెప్పుకోవచ్చు. దీని ద్వారా మీరు స్మార్ట్‌ఫోన్, స్మార్ట్ టీవీలో 1080%జూ% రిజల్యూషన్‌లో 90 రోజుల పాటు కంటెంట్ చూడవచ్చు. ఇది అభిమానులకు బెస్ట్ ఆప్షన్ అవుతుందని మార్కెట్ వర్గాలు చెబుతున్నాయి. అయితే, దీనిలో కాలింగ్ లేదా ఎస్‌ఎంఎస్ సౌకర్యం ఉండదు. జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్‌తో కూడిన ఈ కొత్త 'డేటా ఓన్లీ ప్యాక్'ను యాక్టివేట్ చేయడానికి, వినియోగదారులు బేస్ ప్లాన్ తీసుకోవాలి లేదా మీ ఫోన్‌లో ఇప్పటికే ఉండాలి. ఐపీఎల్ ప్రియుల కోసం మరో రెగ్యులర్ ప్లాన్ కూడాలో లిస్ట్ అయి ఉంది, దానిలోనూ జియో హాట్‌స్టార్ సబ్‌స్క్రిప్షన్ పొందొచ్చు. ఆ ప్లాన్ ధర 149 రూపాయలు, 90 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. దీనిలో కంటెంట్‌ను కేవలం ఒక్క పరికరంలో మాత్రమే చూడగలరు. ఇది ప్రీమియం ప్లాన్ కాదు కాబట్టి ప్రకటనలు కూడా ఉంటాయి. అయితే, 100 రూపాయల ప్లాన్‌లో, వినియోగదారులు స్మార్ట్‌ఫోన్ %ు% స్మార్ట్‌టీవీ రెండింటిలోనూ మ్యాచ్‌లను చూడొచ్చు. ఇంకా, జియో హాట్‌స్టార్‌లో స్ట్రీమ్ అవుతున్న వెబ్ సిరీస్‌లు, సినిమాలను కూడా 1080పీ రిజల్యూషన్‌లో వీక్షించవచ్చు. దీనితో పోలిస్తే, జియో హాట్‌స్టార్ సూపర్ ప్లాన్‌కు సమానమైన స్టాండ్ ఎలోన్ రీఛార్జ్ ప్లాన్ మరొకటి ఉంది, దాని ధర 299 రూపాయలు.

## పాండ్యాపై ఓ మ్యాచ్ నిషేధం అమలు

**ఐపీఎల్ 2025 మార్చి 22 నుంచి ప్రారంభం కానుంది. ఈ మెగా టీ20 లీగ్ 18వ ఎడిషన్ కోసం సన్నాహాలు ముమ్మరంగా జరుగుతున్నాయి. ఈ టోర్నమెంట్ కోసం అన్ని జట్లు సిద్ధంగా ఉన్నాయి. కానీ, ముంబై ఇండియన్స్ డబుల్ దెబ్బను చవిచూసింది. ముంబై జట్టు కెప్టెన్ హార్దిక్ పాండ్యా మొదటి మ్యాచ్‌కు దూరంగా ఉండగా, ఇప్పుడు స్టార్ ఫాస్ట్ బౌలర్ జస్‌ప్రీత్ బుమ్రా కూడా మొదటి కొన్ని మ్యాచ్‌లకు దూరంగా ఉంటాడు. మార్చి 23న చెన్నై సూపర్ కింగ్స్‌తో ముంబై ఇండియన్స్ తన ప్రయాణాన్ని ప్రారంభిస్తుంది. ఈ మ్యాచ్‌కు హార్దిక్, బుమ్రా జట్టుతో ఉండరు. ఇటువంటి పరిస్థితిలో, ప్లేయింగ్-11 ఎలా ఉంటుంది, జట్టుకు ఎవరు కెప్టెన్ అవుతారు? ఇలాంటి ఎన్నో ప్రశ్నలు అభిమానులను వేధిస్తున్నాయి. మొదటి మ్యాచ్‌లో ముంబై ఇండియన్స్ చెన్నై సూపర్ కింగ్స్ మధ్య జరగనుంది. ముంబై ఇండియన్స్ జట్టుకు తొలి మ్యాచ్‌లోనే ఊహించని బిగ్ షాక్ తగిలింది.**






## రెజ్లర్లకు భారీ ఊరట..

డబ్ల్యుఎఫ్ఐపై పై సస్పెన్షన్?ను ఎత్తివేసిన కేంద్రం

రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా-డబ్ల్యుఎఫ్ఐపై విధించిన సస్పెన్షన్‌ను కేంద్ర క్రీడాశాఖ ఎత్తివేసింది. తద్వారా దేశీయ టోర్నమెంట్ల నిర్వహణకు అంతర్జాతీయ టోర్నమెంట్లకు జాతీయ జట్ల ఎంపికకు రెజ్లింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియాకు మార్గం సుగమం చేసింది. అండర్-15, అండర్-20 జాతీయ ఛాంపియన్‌షిప్‌లను హడావిడిగా ప్రకటించినందుకు 2023 డిసెంబరు 24న డబ్ల్యుఎఫ్ఐని కేంద్రం సస్పెండ్ చేసింది. డబ్ల్యుఎఫ్ఐకి జరిగిన ఎన్నికల్లో సంజయ్ సింగ్ నేతృత్వంలోని ప్యానెల్ 2023 డిసెంబర్ 21న విజయం సాధించింది. అయితే మాజీ డబ్ల్యుఎఫ్ఐ అధ్యక్షుడు బ్రిజ్‌భూషణ్ శరణ్ సింగ్‌కు పట్టున్న గోండాలోని నందినినగర్‌లో జాతీయ ఛాంపియన్‌షిప్ నిర్వహించాలని తీసుకున్న నిర్ణయం కేంద్రం ప్రభుత్వానికి ఆగ్రహం తెప్పించింది. ఆ కారణంగానే డబ్ల్యుఎఫ్ఐను సస్పెండ్ చేసింది. తాజాగా దిద్దుబాటు చర్యలు తీసుకున్నందున సస్పెన్షన్ ఎత్తివేయాలని నిర్ణయించినట్లు కేంద్రం పేర్కొంది.



# దెబ్బకొట్టిన క్లైమాక్స్ సెంటిమెంట్

సూపర్ స్టార్ మహేష్ బాబుకి టాలీవుడ్‌లో ఫ్యాన్ ఫాలోయింగ్ ఎక్కువే. ఆయన సినిమాల కోసం అభిమానులు ఎప్పుడూ ఎదురు చూస్తుంటారు. ప్రస్తుతం మహేష్.. రాజమౌళితో భారీ ప్రాజెక్ట్ చేస్తుండగా, ఈ సినిమా ఎలా ఉంటుంది, ఎన్ని సంచలనాలు సృష్టిస్తుందని లెక్కలు వేసుకుంటున్నారు .అయితే తాజాగా మహేష్ మూవీ క్లైమాక్స్‌లకి సంబంధించిన ఓ వార్త నెట్టింట వైరల్ అవుతుంది. మహేష్ బాబు నటించిన బాబీ సినిమా కోసం రెండు క్లైమాక్స్‌లు షూట్ చేశారట. ఇప్పటి జనరేషన్ వాళ్లకి ఈ విషయం తెలియదు. మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ జంటగా శోభన్ దర్శకత్వంలో 2002లో బాబి సినిమా రూపొందింది.

సినిమా మహేష్ నటించిన తొలి లవ్ స్టోరీ మూవీ కాగా, ఈ సినిమాకి మణిశర్మ మ్యూజిక్ అందించారు. ప్రకాష్ రాజ్, రఘువరన్, బ్రహ్మానందం, సునీల్, రవిబాబు ఇలా భారీ కాస్టింగ్ తో ఈ చిత్రాన్ని రూపొందించారు.'టక్కరి దొంగ ' లాంటి కౌబాయ్ మూవీ తరువాత మహేష్ నుండి వచ్చిన ఈ మూవీపై అభిమానులు భారీ ఆశలు పెట్టుకున్నారు. అయితే సినిమా రిలీజ్ అయ్యాక ఫ్యాన్స్ చాలా డిజప్పాయింట్ అయ్యారు. అందుకు కారణం క్లైమాక్స్ లో మొత్తం అందరూ చనిపోతారు. హీరో మహేష్ బాబు, హీరోయిన్ ఆర్తి అగర్వాల్ కూడా పోలీస్ కాల్పుల్లో చనిపోవడంతో సినిమా ఎండ్ అయిపోతోంది. అయితే ఇది మహేష్ ఫ్యాన్స్‌ని నిరాశకు చేసింది. పెద్ద గొడవ చేశారు. సెకండ్ షో సమయానికి డిజాస్టర్ అన్నారు. దాంతో ప్రొడక్షన్ టీం హడావుడిగా మరో చిన్న సీన్ షూట్ చేసి క్లైమాక్స్ మార్చేశారు. దాని ప్రకారం సినిమాలో ఆర్తి అగర్వాల్ తండ్రి ప్రకాష్ రాజ్ వచ్చి పోలీస్ కాల్పుల్లో గాయపడిన మహేష్ బాబు, ఆర్తి అగర్వాల్ ని హాస్పిటల్ కి తీసుకువెళ్లినట్టు చూపిస్తారు. ఇక చివరికి ఇద్దరికి పెళ్లి చేసి శుభం కార్డ్ వేస్తారు. అలా చేసిన కూడా సినిమా రిజల్ట్ మారలేదు. ఈ సినిమా రిలీజ్ అయిన మూడు నెలల గ్యాప్‌లో ఒక్కడు చిత్రం రిలీజ్ అయి మహేష్ కెరియర్‌ని పూర్తిగా మార్చి వేసింది. ఫ్యాన్స్ కు 'ఒక్కడు ' ఫుల్ మీల్స్ పెట్టేసింది. ఆ సక్సెస్ తో 'బాబీ ' గాయాన్ని మర్చిపోయారు ప్రిన్స్ అభిమానులు.




## సమంతతో మరోమారు నందిని మూవీ





స్టార్ బ్యూటీ సమంత, టాలీవుడ్ స్టార్ దర్శకురాలు నందినిరెడ్డితో మళ్లీ చేతులు కలపబోతున్నట్లు తెలుస్తుంది. ఇప్పటికే వీరిద్దరి కలయికలో వచ్చిన జబర్దస్త్, ఓ బేబీ చిత్రాలు ప్రేక్షకులను ఆకట్టుకున్న సంగతి తెలిసిందే. అయితే ఈ జోడీ మళ్లీ మరో ఆసక్తికరమైన ప్రాజెక్ట్‌తో రాబోతున్నట్లు తెలుస్తోంది. సమంత సొంత ప్రోడక్షన్ అయిన ట్రాలాలా మూవింగ్ పిక్చర్స్ ద్వారా ఈ చిత్రాన్ని నిర్మించే అవకాశం ఉందని సమాచారం. ఈ సినిమా రీమేక్ కాకుండా ఒరిజినల్ స్క్రిప్ట్‌తో రూపొందనుందని నందిని రెడ్డి ఇటీవల ఒక ఇంటర్వ్యూలో చెప్పుకోచ్చింది. కాగా ఈ ప్రాజెక్ట్‌పై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది. ఃనిమాల విషయానికి వస్తే.. గతేడాది సిటాడెల్: హనీ బన్నీ అనే వెబ్ సిరీస్‌తో ప్రేక్షకుల ముందుకు వచ్చింది సామ్. స్పై థ్రిల్లర్‌గా వచ్చిన ఈ వెబ్ సిరీస్‌లో వరుణ్ ధావన్ కథానాయకుడిగా నటించాడు. రాజ్ అండ్ డీకే ఈ వెబ్ సిరీస్‌కు దర్శకత్వం వహించగా.. కే కే మీనన్, సికందర్ ఖేర్, సాకిబ్ సలీం తదితరులు ఈ సినిమాలో కీలక పాత్రల్లో నటించారు. ఈ సిరీస్ ప్రస్తుతం అమెజాన్ ప్రైమ్‌లో స్ట్రీమింగ్ అవుతుంది.

## మళ్లీ నటించేందుకు సిద్దంగా నటి రంభ

అలనాటి నటి రంభ మరోమారు అలరించేందుకు సిద్ధమయ్యారు. త్వరలోనే తెరంగేట్రం చేసేందుకు రెడీగా ఉన్నారు. 1990ల్లో స్టార్ హీరోల సరసన నటించి మెప్పించారు నటి రంభ. ఈ నటి మరోసారి వెండి తెరపై సందడి చేయనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా తమిళ నిర్మాత ఓ ఫిల్మ్ ఫెస్టివల్‌లో ఈ వార్తలపై స్పందించారు. ఆమె రీ ఎంట్రీ ఇవ్వనున్నట్లు స్పష్టం చేశారు. ఇటీవల జరిగిన ఫిల్మ్ ఫెస్టివల్‌లో తమిళ నిర్మాత కలైపులి ఎస్.థాను రీ ఎంట్రీ గురించి మాట్లాడారు. 'రంభ ఆర్థికంగా సెటిల్ అయ్యారు. తన భర్త కూడా పెద్ద వ్యాపారవేత్త. ఆయన ఇటీవల నన్ను కలిసినప్పుడు రంభకు మంచి సినిమాలో అవకాశం ఇవ్వమని కోరారు. అలాంటి ప్రాజెక్ట్ ఏమైనా ఉంటే కచ్చితంగా ఆమెను సంప్రదిస్తానని అతడికి హామీ ఇచ్చాను' అని చెప్పారు. దీంతో త్వరలోనే ఈ నటి రీ ఎంట్రీ ఖాయమని అభిమానులు భావిస్తున్నారు. రాజేంద్ర ప్రసాద్ హీరోగా నటించిన 'ఆ ఒక్కటి అడక్కు' సినిమాతో టాలీవుడ్‌లో గుర్తింపు తెచ్చుకున్నారు రంభ. ఆ తర్వాత వరుసగా స్టార్ హీరోల సినిమాల్లో అవకాశాలు సొంతం చేసుకున్నారు. అంతేకాదు.. దేశముదురు, యమదొంగ సినిమాల్లో స్పెషల్ సాంగ్స్‌లో అదరగొట్టారు. ఈ పాటలు ఇప్పటికీ ట్రెండింగ్‌లో ఉన్నాయి. 2010లో కెనడాలో స్థిరపడిన ఇంద్రకుమార్‌ను వివాహం చేసుకున్నారు. దీంతో కొంతకాలంగా సినిమాలకు దూరంగా ఉంటున్నారు. నటనకు దూరంగా ఉంటున్నప్పటికీ పలు టీవీ డ్యాన్స్ షోలకు న్యాయ నిర్ణేతగా వ్యవహరిస్తున్నారు. చివరిసారి 2008లో వెండితెరపై కనిపించారు రంభ.





## ఒడిషాలో నటి ప్రియాంక

### రాజమౌళి సినిమాపై సర్వత్రా చర్చలు

ప్రస్తుతం ఎక్కడ చూసినా మహేశ్ బాబు, రాజమౌళి సినిమా ముచ్చట్లే వినిపిస్తున్నాయి. రాజమౌళి దర్శకత్వంలో స్టార్ హీరో మహేశ్ బాబు నటిస్తున్న ఈ సినిమా అప్‌డేట్స్ కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. ఇందులో ప్రియాంక చోప్రా కీలకపాత్రలో కనిపించనున్న విషయం తెలిసిందే. ఈ నటి పంచుకుంటున్న తన అప్‌డేట్స్ క్షణాల్లో వైరల్ అవుతున్నాయి. తాజాగా ప్రియాంక తన ఇన్‌స్టాలో కొన్ని ఫొటోలు, వీడియో పంచుకున్నారు. ఆ వీడియో చూస్తే, ఆమె ఒడిశా వెళ్లినట్లు తెలుస్తోంది. దానితో పాటు విమానం నుంచి చూస్తున్న ఓ స్టైలిష్ ఫొటోను కూడా ప్రియాంక షేర్ చేశారు.షూటింగ్ కోసమే ఆమె అక్కడకు వెళ్లినట్లు సమాచారం. మార్చి 10న విమానాశ్రయంలోని సిబ్బందితో ప్రియాంక దిగిన ఫొటో కూడా నెట్టింట వైరలైన విషయం తెలిసిందే. లార్జ్ దేన్ లైఫ్ కథలకు రాజమౌళి పెట్టింది పేరు. జక్కన్న ఏం చేసినా దాన్ని క్షుణ్ణంగా పరిశీలించి, భారీ హంగులు అద్ది ప్రేక్షకులకు అందిస్తారు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన మరో వార్త కూడా మీడియాలో వైరల్ అవుతోంది. ఈ సినిమాలో రాజమౌళి కాశీ నగరాన్ని చూపనున్నట్లు వార్తలు వస్తున్నాయి. ఎప్పడూ రద్దీగా ఉండే కాశీలో షూటింగ్ నిర్వహించడం కష్టం. దీంతో నిజంగా కాశీని తలపించేలా అద్భుతమైన సెట్ వేయనున్నారట. ఈ సినిమాలోని కీలక భాగం కాశీ పట్టణానికి సంబంధం ఉంటుందని అందుకే రాజమౌళి ఈ సెట్ వేయనున్నారని సమాచారం. అడవులు, నదులు, ఆధ్యాత్మిక నగరాలు.. ఇలా విభిన్న ప్రకృతి దృశ్యాలతో ప్రేక్షకులను ఎప్పటికీ మర్చిపోలేని సినిమాటిక్ అనుభూతిని అందించేందుకు రాజమౌళి సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది.

## రికార్డులు సృష్టిస్తున్న ఛావా

విక్కీ కౌశల్ ప్రధాన పాత్రలో తెరకక్కిన 'ఛావా'రికార్డులు సృష్టిస్తోంది. ఇప్పటికే బీటౌన్‌లో ఎన్నో రికార్డులు తన ఖాతాలో వేసుకోగా.. తాజాగా మరో మైలురాయిని చేరుకుంది. సినీ ఇండస్ట్రీలో చరిత్ర సృష్టించిన 'బాహుబలి 2' రికార్డును అధిగమించింది. దీంతో విక్కీ అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు. రాజమౌళి దర్శకత్వంలో తెరకెక్కిన 'బాహుబలి 2' అంతర్జాతీయ స్థాయిలో భారతీయ సినిమాకు గుర్తింపుతెచ్చింది. దేశవ్యాప్తంగానూ విడుదలైన అన్ని ప్రాంతాల్లో భారీ వసూళ్లు సొంతం చేసుకుంది. హిందీలో ఈ చిత్రం రూ.510 కోట్లు వసూళ్లు రాబట్టింది. ఇప్పుడీ కలెక్షన్లను 'ఛావా' అధిగమించింది. ఫిబ్రవరి 14న విడుదలైన 'ఛావా' ఇప్పటివరకూ బీ టౌన్‌లో రూ.516 కోట్లు వసూళ్లు చేసింది. దీంతో 25 రోజుల్లోనే బాలీవుడ్‌లో 'బాహుబలి 2' రికార్డును అధిగమించి చరిత్ర సృష్టించింది. అంతేకాదు హిందీ చలనచిత్ర చరిత్రలోనే అత్యధిక వసూళ్లు సాధించిన ఆరో సినిమాగా 'ఛావా' నిలిచింది. మరోవైపు ఈ సినిమా ఓటీటీ విడుదల గురించి సోషల్ మీడియాలో జోరుగా ప్రచారం జరుగుతోంది. దీని డిజిటల్ హక్కులను నెట్‌ప్లిక్స్ సొంతం చేసుకున్న సంగతి తెలిసిందే. థియే టర్‌లో సూపర్‌హిట్‌గా నిలిచిన ఈ చిత్రం ఏప్రిల్ 11 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు వార్తలు వస్తున్నాయి . త్వరలోనే దీనిపై అధికారిక ప్రకటన రానుందంటూ పోస్ట్‌లు షేర్ అవుతున్నాయి. ఈ చిత్రం ఓటీటీ విడుదలయ్యాక అక్కడ కూడా రికార్డులు నెలకొల్పడం ఖాయంగా కనిపిస్తోంది. లక్ష్మణ్ ఉటేకర్ దర్శకత్వంలో వచ్చిన ఈ చిత్రంలో శంభాజీ మహారాజ్‌గా విక్కీ కౌశల్ ఆయన భార్య యేసుబాయి భోంస్లే పాత్రలో రష్మిక జీవించేశారు.




Printed Published and owned by Polagoni Rajesh Printed at PMRPublications, Ranga Reddy (Dist), Telangana 50150. at H.No 4-136/12,Journalist colony, Turkayamjal,Ranga Reddy District, Telangana-501510 Editor: Polagoni Rajesh. www.sai suryaadaily.com